కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 20 జనవరి 2026 16 పేజీలు



## చందుర్తిలో ఒకేరోజు
# నలుగురు మృతి

ముగ్గురు అనారోగ్యంతో మృతి
మరొకరు పురుగుల మందు
తాగి ఆత్మహత్య.. చందుర్తిలో
తీవ్ర విషాదం

2లో






# మున్సిపోల్స్‌కు.. రెఢీ

2లో

- రెండు, మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదల
- రిజర్వేషన్లతో మారిన తలరాతలు
- గెలుపు గుర్రాల కోసం పార్టీల అన్వేషణ
- సర్వేలు చేయించిన రాజకీయ పార్టీలు..
- సిరిసిల్ల జనరల్ మహిళ
- వేములవాడ బిసీ జనరల్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం అయింది. ఎన్నికలకు సంబంధించి త్వరలో షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు మున్సిపాలిటీలు సిరిసిల్ల, వేములవాడలో ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం చేస్తోంది. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో సిరిసిల్ల, వేములవాడలో రాజకీయ సందడి ఊపందుకుంది. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానం జనరల్ మహిళాగా రిజర్వ్ కాగా వేములవాడ బిసీ జనరల్‌కు కేటాయించారు. వార్డుల రిజర్వేషన్‌ల మార్పుతో చాలమంది నేతలకు నిరాశే మిగిలింది.

## వనదేవతకు
# ప్రణమిల్లి..

- మేడారం అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతమేనన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూలవాసుల చరిత్రకు శిల్పరూపం ఇచ్చిన మహోన్నత ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..
- ఆదివాసీ బిడ్డగా సీతక్క చేసిన కృషి ఫలితం... మేడారం పునర్నిర్మాణం..

2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : పసుపుకుంకుమలే దైవంగా.. బెల్లమే బంగారంగా.. బండారే భరోసాగా... రూపమే లేని వనదేవతల ఆరాధనకు పెట్టింది పేరైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర పునర్నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు కాదు.సీతక్క మహోన్నత సంకల్పానికి సీఎం రేవంత్ రెడ్డి కార్యరూపం ఇచ్చిన పాలనాత్మక సమన్వయానికి ప్రతీకనే నయా మేడారం. దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారంలో ..251 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజకీయాలకతీతంగా ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుగా నిలిచాయి.





# వనదేవతకు ప్రణమిల్లి..

## మేడారం అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతమేనన్న సీఎం రేవంత్ రెడ్డి

## మూలవాసుల చరిత్రకు శిల్పరూపం ఇచ్చిన మహోన్నత ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..

## ఆదివాసీ బిడ్డగా సీతక్క చేసిన కృషి ఫలితం...మేడారం పునర్నిర్మాణం..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

పసుపుకుంకుమలే దైవంగా.. బెల్లమే బంగారంగా.. బండారే భరోసాగా... రూపమే లేని వనదేవతల ఆరాధనకు పెట్టింది పేరైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర పునర్నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు కాదు.సీతక్క మహోన్నత సంకల్పానికి సీఎం రేవంత్ రెడ్డి కార్యరూపం ఇచ్చిన పాలనాత్మక సమన్వయానికి ప్రతీకనే నయా మేడారం. దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారంలో ..251 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజకీయాలకతీతంగా ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుగా నిలిచాయి.

### మనవడితో నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి.

సోమవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి పునర్నిర్మాణం చేసిన సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని భక్తులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన మనవడితో కలిసి నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకున్నారు. అంతకు ముందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల ప్రాంగణంలో మంత్రి సీతక్క మంత్రివర్గ సహచరులకు పట్టు వస్త్రాలు అందజేశారు.గద్దెల ప్రాంగణంలో ఉన్న భక్తులతో సీఎం కరచాలనం చేశారు.

### మేడారం కేవలం జాతర కాదు.. ఇది ఆదివాసి అస్తిత్వ చరిత్ర.

మేడారం జాతర పనులను అత్యంత వేగంగా చేయడం వెనుక, సీఎం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసిన మంత్రి సీతక్క నిబద్ధత స్పష్టంగా కనిపించింది. "మేడారం కేవలం జాతర కాదు.. ఇది గిరిజన చరిత్ర.సీఎం దృష్టి మేడారం పునర్నిర్మాణాన్ని సాధారణ మౌలిక వసతుల అభివృద్ధిగా కాకుండా ఆదివాసీ నాగరికతకు శాశ్వత గుర్తింపుగా చూడాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టి.అందుకే బడ్జెట్ కేటాయింపుల నుంచి రూపకల్పన వరకు ఎక్కడా రాజీ పడలేదు.అభివృద్ధి పేరుతో ఆదివాసీ సంస్క ృతి సంప్రదాయాలకు భంగం కలగకూడదన్న ఆలోచనను సీఎం స్పష్టంగా వ్యక్తం చేయగా,ఆ దిశలోనే మంత్రి సీతక్క కార్యాచరణను రూపొందించారు.సీఎం ఆలోచనలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండ సురేఖ కార్యాచరణను సీఎం ఇచ్చిన ఆదేశాలను కేవలం ఫైలులకే పరిమితం చేయకుండా భూమిపైకి తీసుకువచ్చిన బాధ్యతను భుజాన వేసుకున్నారు.



ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట

కోయ పెద్దలతో సంప్రదింపులు,శిల్ప నమూనాల ఎంపిక,తాళపత్రాల్లోని చరిత్రకు శిల్పరూపం, మూడు నెలల్లో పనుల పూర్తి లక్ష్యం ఇవన్నీ చరిత్ర పుటల్లో సీతక్క పేరు సువర్ణాక్షరాలతో లికించబడే సమయమిదే.ఈ ప్రతి అంశంలోనూ సీఎం,మంత్రి సీతక్క మధ్య నిరంతర సమన్వయం కొనసాగింది. అవసరమైన చోట సీఎం వెంటనే నిర్ణయాలు తీసుకోగా, వాటిని అమలు చేయడంలో సీతక్క వేగం చూపించారు.

### మహోన్నత ఆవిష్కారానికి 100 రోజులు

100 రోజుల్లో మహాకార్యం.. పాలన సమన్వయానికి ఉదాహరణే నేటి మేడారం. సెప్టెంబర్ 23న సీఎం రేవంత్ రెడ్డి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, మూడు నెలల్లోనే పనులు పూర్తవడం పాలనలో సమన్వయం లేకపోతే సాధ్యం కాని విషయం. సీఎం స్థాయిలో నిర్ణయాలు వేగంగా రావడం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క క్షేత్ర పర్యవేక్షణ నిరంతరం జరగడం ఈ ప్రాజెక్టును మైలురాయిగా మార్చింది.

### ఆదివాసీ సంస్కృతికి ప్రభుత్వ రక్షణ

మేడారం అభివృద్ధిలో సీఎం, మంత్రి సీతక్కల ఉమ్మడి లక్ష్యం ఒక్కటే. "ఆదివాసీ సంస్కృతిని తాకకుండా, తుడిచిపెట్టకుండా, భవిష్యత్తు తరతరాలకు అందించాలి." ఇదే వారి లక్ష్యంగా ముందుకు సాగింది.4 వేల టన్నుల గ్రానైట్‌పై చెక్కిన 7 వేల శిల్ప చిత్రాలు, ఆదివాసీల జీవన విధానాన్ని, పోరాట చరిత్రను, దేవతారాధనను సజీవంగా చూపిస్తున్నాయి.ఇది సీఎం విధానానికి, సీతక్క అమలుకు వచ్చిన ఫలితం.

### భారీ భద్రత నడుమ మేడారం.

భద్రతలోనూ ఉమ్మడి వ్యూహం అమలు చేశారు. మేడారం జాతర భద్రత విషయంలోనూ సీఎం,సీతక్కల సమన్వయం కనిపించింది. సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం చేస్తే,అరణ్య ప్రాంత భౌగోళికతను అర్థం చేసుకుని అమలు సూచనలు ఇచ్చింది మంత్రి సీతక్క.మేడారం 2.0 యాప్లో, ఏఐ డ్రోన్లు, హీలియం బెలూన్లు, జియోట్యాగ్ వ్యవస్థ వంటి సాంకేతిక పరిజ్ఞానంప్రణాళికలో సీఎం ముద్ర, అమల్లో మంత్రి సీతక్క పట్టు స్పష్టంగా కనిపిస్తోంది.

### సీతక్క ముద్రతో మేడారంలో మరో చరిత్రకి నాంది..

సమన్వయ పాలన మేడారం పునర్నిర్మాణంలో మైలురాయిగా నిలిచింది.మేడారం పునర్నిర్మాణం ఒక ఆలయ అభివృద్ధి మాత్రమే కాదు. సీఎం రేవంత్ రెడ్డి విధాన దృక్పథానికి, మంత్రి సీతక్క కార్యనిబద్ధతకు మధ్య ఉన్న బలమైన సమన్వయానికి నిదర్శనం.అరణ్య ఆరాధనకు శిల్పరూపం ఇచ్చిన ఈ ఘట్టం సీతక్క కృషి చిరస్థాయిగా చరిత్రలో గుర్తుండి పోతుందన్న అభిప్రాయం భక్తుల్లో వ్యక్తమవుతోంది.

---

### మున్సిపల్ ఎన్నికలకు

# రంగం సిద్ధం...

- రెండు, మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదల
- రిజర్వేషన్‌లతో మారిన తలరాతలు
- గెలుపు గుర్రాల కోసం పార్టీల అన్వేషణ
- ఇప్పటికే సర్వేలు చేయించిన రాజకీయ పార్టీలు
- సిరిసిల్ల జనరల్ మహిళ, వేములవాడ బీసీ జనరల్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః** మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం అయింది. ఎన్నికలకు సంబందించి త్వరలో షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు మున్సిపాలిటీలు సిరిసిల్ల, వేములవాడలో ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం చేస్తోంది. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో సిరిసిల్ల, వేములవాడలో రాజకీయ సందడి ఊపందుకుంది. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానం జనరల్ మహిళాగా రిజర్వ్ కాగా వేములవాడ బీసీ జనరల్‌కు కేటాయించారు. వార్డుల రిజర్వేషన్‌ల మార్పుతో చాలమంది నేతలకు నిరాశే మిగిలింది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు సమావేశాలు నిర్వహించి మున్సిపల్ ఎన్నికలకు నాయకులను సమాయత్తం చేశారు. వార్డుల వారీగా ఎవరు గెలుస్తారనే అంశంపై సర్వేలు కూడ చేయించారు. సిరిసిల్లలో ప్రధానంగా కెటిఆర్ ఉండడంతో రాష్ట్ర స్థాయిలో ఇక్కడ అందరి దృష్టి ఉంది. దీంతో కెటిఆర్ కూడ సిరిసిల్ల మున్సిపల్‌పై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులుండగా వేములవాడ పరిధిలో 28 వార్డులున్నాయి. వార్డుల రిజర్వేషన్‌ల మార్పుతో పోటీ చేయాలనుకున్న నాయకుల తరరాతలు మారిపోయాయి. సిరిసిల్ల చైర్‌పర్సన్ జనరల్ మహిళకు కేటాయించడంతో ఈసారి కూడ మహిళకే అవకాశం దక్కింది. గత ఎన్నికల్లో బీసీ మహిళకు రిజర్వ్ చేశారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో పోటీ చేస్తున్న నాయకుల హడావుడి కనిపిస్తోంది. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా రాజకీయ పార్టీల నేతలు పావులు కదుపుతున్నారు. పలు వార్డుల్లో రిజర్వేషన్‌లతో మహిళలుగా మారడంతో నాయకులు తమ సతులను రంగంలో ఉంచేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సిరిసిల్ల మున్సిపాల్టిలో పలువురు బిఆర్ఎస్ అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ మద్దతు కోరుతున్నారు. సిరిసిల్లలో బిఆర్ఎస్, వేములవాడలో కాంగ్రెస్ పార్టీల టికెట్ల కోసం నాయకులు పోటీ పడుతున్నారు. మున్సిపల్ ఎన్నికలను బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతుండగా ఎలగైనా ఈసారి బిజెపి సత్తా చాటాలని బిజెపి బండి సంజయ్ అనుకుంటున్నారు. రేపో, ఎల్లుండో ఎన్నికలకు సంబందించిన షెడ్యూల్ విడుదల అవుతుందని బావిస్తున్నారు. ఫిబ్రవరి 15లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం కూడ బావిస్తుండడంతో పట్టణాల్లో రాజకీయం వేడెక్కింది. అన్ని పార్టీల అధినేతలు రిజర్వేషన్‌లు మార్పుతో ఆయా వార్డుల్లో సమర్థుడైన నాయకుని ఎంపికకు కసరత్తు చేస్తున్నాయి. సిరిసిల్లలో 39 వార్డులకు 117 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి వార్డుకు మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వార్డుల సభ్యుల ఎంపికలో ఆర్థికంగా, మంచి పేరున్న నాయకున్ని బరిలో దింపేందుకు అన్ని పార్టీల కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్‌లు మినహ మిగతా అన్ని వార్డుల్లో పోటాపోటి తీవ్రంగా ఉండే అవకాశాలుండడంతో డబ్బులు ఖర్చు పెట్టే నాయకుల కోసం పార్టీలు ఇప్పటికే సర్వేలు చేయించారు. ప్రతిష్టాత్మకమైన చైర్మన్ స్థానాలను దక్కించుకోవాలంటే అన్ని వర్గాల మద్దతు కీలకం కావడంతో వారిని ప్రసన్నం చేసుకునే పనిలో రాజకీయ పార్టీల నేతలు పలు రకాల ఎత్తుగడలకు శ్రీకారం చుడుతున్నారు. వార్డుల్లో నాయకుల హడావిడి కనిపిస్తుండడంతో ఎన్నికలపై ప్రజలు చర్చించుకుంటున్నారు.



---

# చందుర్తిలో ఒకేరోజు నలుగురు మృతి

## ముగ్గురు అనారోగ్యంతో మృతి

## మరొకరు పురుగుల మందు తాగి ఆత్మహత్య

## చందుర్తిలో తీవ్ర విషాదం

**చందుర్తి ప్రభాతవార్త :** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు, అనారోగ్యం బారిన పడి మహిళ, పక్షవాతంత్రంతో మంచం పట్టిన మరో వ్యక్తి ఆరోగ్యం కుదుటపడుతలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లవారుజాము నుంచే గ్రామంలో నాలుగు గంటల వ్యవధిలో నలుగురు మృతి చెందిన సంఘటన చందుర్తి మండల కేంద్రంలో సోమవారం విషాదం నింపింది, చందుర్తి మండల కేంద్రానికి చెందిన మర్రి మల్లేశం గ్రా మంలోని ఎయిర్ కంప్రెసర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు . గత 15 రోజుల క్రితం బిపి, షుగర్ ఎక్కువ కాగా ఆస్పత్రికి వెళ్లారు. కరీంనగర్ లో వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని అక్కడి నుంచి హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రూ. లక్షలు ఖర్చు పెట్టిన ఆరోగ్యం కుదుటపడకపోవడంతో పాటు విగత జీవుడై సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు, హైదరాబాద్ నుంచి చందుర్తికి మృతదేహం తీసుకువచ్చారు. శవం ఇల్లు చేరిన రెండు గంటల వ్యవధిలోని ఇదే గ్రామానికి చెందిన బుర్ర లక్ష్మీదేవి అనారోగ్యంతో గత కొద్ది కాలంగా భాదపడుతూ తుది శ్వాస విడిచారు. ఈ సంఘటన జరిగిన మూడు గంటల వ్యవధిలోని ఇదే గ్రామానికి చెందిన ఏనుగుల రాజయ్య పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఆసుపత్రుల చుట్టూ తిరిగిన రోగం నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించారు. ఈ గమనించిన కుటుంబ సభ్యులు వేములవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించే క్రమంలోని మృతి చెందాడు. రాజయ్య భార్య ఏనుగు దేవవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. అలాగే చిలక భాస్కర్ అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు, ముగ్గురు అనారోగ్యంతో మృతి చెందగా, మరొకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటనన్ని యాదృచ్ఛికంగా జరిగినప్పటికీ ఒకే రోజు గ్రామంలో నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.









# కాంగ్రెస్ పార్టీకి నీకు సంబంధం ఏమిటి

**ముందు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు.బీ ఫామ్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు..**

**ప్రజా పాలన.. సంక్షేమ పథకాలకు. మద్దతు ఇస్తే స్వాగతిస్తాం..**

**పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..**

**పదేళ్లు కష్టపడ్డ..పార్టీ జెండా మోసిన వారికిటిక్కెట్లు..**

**యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారణం..**

**నైతిక విలువలు.రాజ్యంగ నిబంధనలు గురించి ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడటం విడ్డూరం..**

**కాంగ్రెస్ కార్యకర్తల్లో గొడవలు సృష్టించవద్దు..జగిత్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ కంచుకోటం..**

**50 స్థానాల్లో గెలుస్తాం..మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి..**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీకి నీకు సంబంధం ఏమిటని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నావని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాజీమంత్రి జీవన్ రెడ్డి మండిపడ్డాడుజగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో సోమవారం కాంగ్రెసు పార్టీ అభిమానులు, మిత్రుల కలయిక సమావేశం అనంతరం మాజీమంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూరాజ్యాంగా. నిబంధనలు.. నైతిక విలువల గురించి ఏ పార్టీలో ఉన్న దో తెలియని వ్యక్తి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది అన్నారుఅభివృద్ధి కోసం పెద్దలను కలవడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు అన్నారుప్రభుత్వం కార్యక్రమాలు. మద్దతు ఇవ్వడంపై స్వాగతిస్తున్నం అన్నారుమంచి పనులు చేసినప్పుడు ప్రతి పక్షాలు స్వాగతించడం పరిపాటి అభివృద్ధి అనేది అందరికీ సంబంధించింది అన్నారుసి ఎం రేవంత్ రెడ్డి గత సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ... ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, 500 లకే సిలిండర్పథకాలను, సన్న బియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నారు అన్నారుతెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసంముఖ్యమంత్రి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి, మంజూరుకు కృషి చేస్తుండడం బాధ్యత బాధ్యతగా భావిస్తున్నాం అన్నారు2014 లో ముఖ్యమంత్రి కేసీఆర్ నుజగిత్యాల ఎమ్మెల్యేగా నేను బోర్నపల్లి వంతెన కోసం కేసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసారు అన్నారుఅభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలవడం..ప్రభుత్వంతో కలిసి పని చేయటాన్ని ఎవరు విబేధించటం లేదు అన్నారుకాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో నీ జోక్యం ఏమిటి అని ఎమ్మెల్యేను నిలదీస్తున్నాను అన్నారుఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితి అధ్యక్షుల్లో 13 మంది కాంగ్రెసులో కలిస్తే, నేను మాత్రమే గతంలో కలవలేదు అన్నారుజగిత్యాల శాసన సభ్యుడిగా.. జగిత్యాల ప్రాంత అభివృద్ధి కి జగిత్యాలలో బస్ డిపో ఏర్పాటుచేసిన.. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు ఎంతగానో అభివృద్ధి చేశానన్నారుకాంగ్రెస్ పార్టీ వ్యతిరేక భావజాలంతో టీడీపీ ఏర్పాటు చేశారు అన్నారుచంద్ర బాబు నాయుడు అల్లుడు అయి ఉండి కూడా తెలుగుదేశం పార్టీనీ విభేదించారు.టీడీపీ లో చేరి, ఆధిపత్యం చెలాయించారు.దీంతో మంత్రి వర్గ పదవికి నేను రాజీనామ చేసి నా రాజీనామా పత్రం గవర్నర్ కు పంపించిన..రికార్డుల్లో ఉంది పరిశీలించుకో అన్నారుపార్టీ ఫిరాయింపుల చట్టం 1985 లో రాజ్యంగంలో పొందు పర్చారు అన్నారుఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చివరి రక్తం బొట్టు వరకు పోరాడుతా అని ప్రాణాలు కోల్పోయారు ఆమె సిద్ధాంతాలతోనే కాంగ్రెస్ పార్టీలో చేరాను అన్నారుదేశ స్వాతంత్రం అనంతరం ప్రాణాలు త్యాగం చేశారు.టీడీపీ శాసన సభ రద్దు చేసిన తర్వాత..కాంగ్రెస్ పార్టీలో చేరాను అన్నారు1984 లో పార్లమెంట్ ఎన్నికలు జరుగగా,, చొక్కా రావు ఆద్వర్యంలో 1984 డిసెంబర్ లో కాంగ్రెసు లో చేరాను అన్నారు వాస్తవాలు తెలుసుకోవాలి కాంగ్రెస్ నుండి ఎంపిక అయి, టీ ఆర్ ఎస్ లో ఎన్నెల్యేకు వ్యతిరేకముగా చేరడం తో 2014 లో కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడిగా.. అందరం వ్యతిరేకించినం..నా నాయకత్వంలో అసెంబ్లీ లో నిరసన వ్యక్తం చేసి, గవర్నర్ కు వినతి పత్రం సమర్పించినం బి ఆర్ఎస్వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేశాం గతంలో అన్నారురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వామూడు నెలల్లో30 కోట్లు నిధులు తీసుకువచ్చి10 కోట్లు ఉపాధి హామీ నిధులు.. 10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు, 10 కోట్లుఅమ్మ ఆదర్శ పాఠశాల నిధులు తీసుకువచ్చిన అన్నారుఎమ్మెల్యే మా హక్కులకు అడ్డం పడుతున్నారు.మా హక్కులు కోసం మాట్లాడుతున్నాం అన్నారుఅందరిని ఒప్పించి మెప్పించి, యావర్ రోడ్డు 40 ఫిట్ల రోడ్డు ను 60 ఫీట్లు విస్తరించిన అన్నారుకూకట్పల్లి తర్వాత కేవలం జగిత్యాలలో మాత్రమే జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసినం అన్నారు.వ్యవసాయ కళాశాల, 25 ఎకరాల్లో మామిడి మార్కెట్, నాక్ శిక్షణ కేంద్రం, ఐటీఐ కలశాల ఏర్పాటు శేషమన్నారుఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా 200 ఎకరాల భూమి సేకరించి 4000 మంది నిరుపేదలకు ఇళ్లు మంజూరు శేషం అన్నారు4000 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉంటే..కాంగ్రెస్ కు పేరు వస్తుందని డబుల్ బెడ్రూం తెర పైకి తీసుకువచ్చారు అన్నారునూకపల్లి డబుల్ బెడ్రూం లో అన్ని విభాగాల అధికారుల తో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కోసం ప్రభుత్వానికి నివేదించిన.. మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది అన్నారుఎమ్మెల్యే డబుల్ బెడ్రూం ఇళ్ల లో మౌలిక వసతులూ కల్పించకుండా ఎన్నికల ముందు లబ్ది కోసం డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసినారు అన్నారు.ఎవరి గౌరీ శంకర్ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ కంపెనీ..నూకపల్లి డబుల్ బెడ్రూం..పనులు..జగిత్యాల పట్టణంలో పనులు అన్ని ఒక్కరికే సింగిల్ టెండర్ తో నిర్వహిస్తూ కాంట్రాక్టర్లు పుట్టగొడుతున్నారు అన్నారు.జగిత్యాల పట్టణానికి టీ యు ఎఫ్ ఐ డి సిగత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు ఎందుకు చేయలేదో ఎమ్మెల్యే కే తెలియాలి అన్నారు.15 కోట్లకు సింగిల్ టెండర్ 3 శాతం అధికం..అగ్రిమెంట్ లేకుండా పనులు.. ఇదేనా మీ అభివృద్ధా. అన్నారుపనుల్లో పారదర్శకత పాటించడం ఎమ్మెల్యేగా నీ బాధ్యత కాదా..అని నిలదీశారు.ఉన్న మాట అంటే ఎమ్మెల్యేకు ఉలుకెందుకు అన్నారుపదేళ్ల లో మీ దౌర్జన్యాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అష్ట కష్టాలు పడుతున్నారు అన్నారుపదేళ్ల నుండి ఎవరు కాంగ్రెస్ పార్టీ జెండా మోశారు వారికి గుర్తింపు ఇవ్వాలని మా విజ్ఞప్తి..టికెట్ల గురించి.. మా అధిష్టానం చూసుకుంటది అన్నారుమా పార్టీ గురించి..టికెట్ల గురించి మాట్లాడటానికి నువ్వు ఎవరు అని మండిపడ్డాడురేవంత్ రెడ్డి ప్రజా పాలన పై ప్రజల్లో సానుకూలత ఉంది.. జగిత్యాలలో50 స్థానాలు గెలుచుకుంటామన్నారుపదేళ్లు కష్టపడ్డ వారు అనుభవించాల..అవకాశ వాదులు అనుభవించాలా మీరే చెప్పండి అన్నారు గెలుపోటములు సహజం..నీది ఏ పార్టీ.. మా పార్టీ గురించి మాట్లాడటానికి నువ్వెవరు అన్నారుఅంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ ఆదర్శం.. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ మల్లికార్జున ఖర్గే..రాహుల్ గాంధీ..నినాదాలు.అంబేద్కర్ నిలువెత్తు చిత్రం ఎదునిబంధనలు తుంగలో తొక్కి అంబేద్కర్ ను అవమానించావు సరికాదు అన్నారుకాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికారున ఖర్గే, మహేష్ గౌడ్, రాహుల్ గాంధీ..కాంగ్రెస్ నాయకుల ఫోటో పెట్టడం ఇదేనా నీ నైతిక విలువా.. రాజ్యంగా నిబంధనలు నీకు తెలియదా అన్నారుచొక్కా రావుకు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా పని చేసిన అన్నారుటీ ఆర్ ఎస్ లో ఏనాడైనా జెండా పట్టినవా నీకు పార్టీ టిక్కెట్ ఎలా వచ్చింది అందరికి తెలిసిన అని అన్నారు2014 లో ఉత్తర తెలంగాణ లోని మూడు జిల్లా లో ఏకైక ప్రతినిధిగా ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ సిద్దంతాం కోసం కట్టుబడి ఉన్నా అన్నారుకార్యకర్తల హక్కులను కాపాడటం నిలబడటం నా బాధ్యత అన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో.ఆశావహుల్లో గందరగోళం సృష్టించడానికి టికెట్ కోసం ఏదో ధరకాస్తు నింపాలని పంపిణీ చేస్తున్నాడు..ఇవేమీ మా పార్టీ నాయకుల దృష్టి లోస్లేదు అన్నారుఈ అంశాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాను అన్నారుజగిత్యాల ప్రజలు గమనిస్తున్నారు నాలుగు దశాబ్దాలుగా ఎవరు కాంగ్రెస్ పార్టీలో పని చేశారు అందరికీ తెలుసునని అన్నారుఉమ్మడి రాష్ట్రంలో జాగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన.. జగిత్యాల మున్సిపాలిటీ2019 మినహా కాంగ్రెస్ పార్టీ కంచుకోట అన్నారుయావర్ రోడ్డు విస్తరణకు ఎవరు అడ్డుపడుతున్నారు అందరికీ తెలుసునని అన్నారుయావర్ రోడ్డు విస్తరించాలని కలెక్టర్ కు నేను లేఖ రాస్తే ఎమ్మెల్యే అడ్డుపడడంతో విస్తారన జాప్యం కావడానికి కారణం ఎమ్మెల్యే అన్నారుయావర్ రోడ్డు విస్తరించాలని 2017 లో టౌన్ ప్లాన్ విభాగం ప్రజా భిప్రాయం సేకరించి నివేదించిన పట్టించుకోలేదు అన్నారుఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు వేయాలని కలెక్టర్ కు నివేదించగా..స్వయంగా పరిశీలించారు.మున్సిపల్ అధికారులు ముందుగా 60 ఫీట్లు మార్కింగ్ చేయాలి..అభివృద్ధి చేయడం గెలిచిన ఎమ్మెల్యేగా మీ బాధ్యత అన్నారు జగిత్యాల పట్టణంలోని సమీకృత వ్యవసాయ మార్కెట్ పత్రిక మిత్రుల తో సందర్శించారుఇది సమీకృత మార్కెటా లేదా గోదామ అని ప్రశ్నించారు 2 సంవత్సరాల 3నెలలు గడిచిన ఇంకా ఇప్పటికీ ఇది వినియోగంలో లేదు దీనిని గోదాంగా గౌరీ శంకర్ ఇన్ఫ్రా కాంట్రాక్టర్ వాడుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు ప్రభుత్వ అధికారులు కలెక్టర్ ఏం చేస్తున్నారు తెలియడం లేదని మండిపడ్డాడుఅభివృద్ధి అంటే ఇదే అని ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారుకార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్,కల్లెపల్లి దుర్గయ్య, బింగి రవి, తోపారపు లావణ్య రజనీకాంత్ , తోపారపు రాజేందర్ , పులి రాము, పల్లికొండ రాజు, చిరంజీవి , షకీల్ , బండారి విజయ్ , బండపల్లి మధు , తిరుపతి ,జుంబర్తి రవి , వజ్రమ్మ , గుమ్ముల రాజేష్ , శివ , గంగాధర్ , జనార్దన్ , రాజేశం , శ్రీహరి , లావణ్యసింగరావు, జున్ను రాజేందర్, మున్నా, కమాలొద్దీన్, గుగ్గిళ్ళ హరీష్, గుంటీ జగదీశ్వర్, , మొగిలి, బారీక్, బదుగు రాజేందర్, ధర రమేష్ బాబు,జిల్లా గంగాధర్,నక్క జీవన్, రియాజ్, హరి, బొల్లి శేఖర్ పాల్గొన్నారు.






## టేకు చెట్లు నరికిన వారిపై కేసు నమోదు...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

టేకు చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్న ఘటన తిమ్మాపూర్





మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామం లోని ఎస్సార్ ఎస్పీ స్థలం గల టేకు చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసి టేకు దుంగలను ఆటోలో తరలిస్తుండగా స్థానికులు గుర్తించి గ్రామపంచాయతీకి తరలించారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వచ్చి వెహికిల్ పైన వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ తెలిపారు

## పూజ చేసుకుంటుండగా దీపం అంటుకుని గాయాలపాలైన వృద్ధురాలు మృతి..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెంకు చెందిన న్యాలకంటి కనకలక్ష్మి (70) ఈ నెల 14వ తేదిన తన ఇంటిలో దేవుడికి పూజ చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు దీపం అంటుకోవడంతో గాయాలపాలైన కనకలక్ష్మిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వారం రోజుల పాటు హన్మకొండలో చికిత్స అందించినప్పటికి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు జమ్మికుంట పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడడం వల్లనే కనకలక్ష్మి మృత్యువాత పడినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటనపై మృతురాలి కుమారుడు న్యాలకంటి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. జమ్మికుంట రోడ్ లోని కుమ్మరివాడ మూల మలుపు వద్ద ఇసుక ట్రాక్టర్ ను వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రసూల్ పల్లి గ్రామానికి చెందిన సింగరవేణి కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కుమార్ ను 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హెడ్ కుకు కు దరఖాస్తుల ఆహ్వానం

*కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో హెడ్ కుక్ పోస్ట్ కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మురళి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల వాసులై స్థానికంగా ఉండేవారు, వంట చేయడంలో అనుభవజ్ఞులైన మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం మండల వనరుల కేంద్రంలో సంప్రదించగలరని ఎంఈఓ పేర్కొన్నారు.

# 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేయనున్న మంత్రి

### స్థల పరిశీలన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో మాతా శిశు,మెడికల్ కాలేజీ దగ్గర 235 కోట్లతో నిర్మించనున్న నూతన ఆసుపత్రి భూమిపూజ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సభ ఏర్పాట్లకు స్థల పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను మీడియా ద్వారా కోరారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.అనంతరం ప్రారంభం కానున్న క్రిటికల్ కేర్ యూనిట్ ,సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ల ఎమ్మెల్యే పర్యవేక్షి ంచారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు..రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటు తో అత్యవసర వైద్యం అందుబాటులోకి వస్తుంది.క్రిటికల్ కేర్ మరియు నూతన ఆసుపత్రితో 20 మండలాలు ఐదు మున్సిపాలిటీలకు ఉపయోగం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్ల సహకారంతో జిల్లా కేంద్రంలో విద్యా వైద్యానికి అత్యధిక మంజూరు. క్రిటికల్ కేర్ ప్రారంభం తో డయాలసిస్,అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు,3 ఆపరేషన్ థియేటర్ లు అందుబాటు లోకి వస్తాయి.జగిత్యాల నిరంతర అభివృద్ధి కోసం కృషి చేస్తా చల్గల్ వాలంటరీ క్షేత్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మినీ స్టేడియం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానున్నాయి నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి గారికి మంత్రులకు జగిత్యాల ప్రజలకు రక్షణ ప్రత్యేక ధన్యవాదాలు. సీనియర్ నాయకులు వారి స్థాయి దిగజారి మాట్లాడడం మానుకోవాలి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్,సూపరిండెంట్ కృష్ణ మూర్తి, ఈ ఈ విశ్వ ప్రసాద్, రాజారెడ్డి, ఆర్ ఎం ఓ లుడా.శ్రీపత్ ,డా.నరేష్,డా.గీతిక,డా.స్వరూప,నాయకులు సందీప్ రావు మాజీ పాక్స్ ఛైర్మెన్, నోముల శేఖర్ రెడ్డి,మతులపురం శేఖర్,నాగుల శ్రీనివాస్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి

కథలాపూర్ ప్రభాతవార్త.



కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కథలాపూర్ బీజేపీ మండలాధ్యక్షులు మల్యాల మారుతి ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు,స్కేలు, పెన్సిలు అందజేశారు. విద్యార్థులు మార్చిలో రాయబోయే పరీక్షలు మంచిగా రాసి అత్యధిక మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు గ్రామానికి,తల్లిదండ్రులు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉదేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు మారుతి తెలిపారు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ఈసందర్భంగా మారుతిని ఉపాద్యాయులు,గ్రామస్తులు అభినందించారు కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల హెడ్ మాస్టర్ లోకిని శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు వనతడుపుల రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,నాయకులు గాందారి శ్రీనివాస్,కొడిపెల్లి రవిందర్,మల్యాల శ్రీనివాస్,కొడిపెల్లి శేఖర్,కాసోజీ ప్రతాప్,నీలి శ్రీధర్,ఆల్గొట్ ప్రమోద్,వీరేందర్,వెంకటేష్,శ్రీకర్,మారుతి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు-ఓటమి కాదు.. ప్రజల సేవే మా లక్ష్యం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బద్దం శ్యామల - రాఘవ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో అభ్యర్థులు హామీలు ఇవ్వడం సాధారణమే. కానీ ఎన్నికలు ముగిశాక ఆ హామీలను మరిచిపోకుండా ప్రజల కోసం నిలబడడం కొందరే చేస్తారు. అలాంటి అరుదైన ఉదాహరణగా భీమారం మండల కేంద్రంలో బద్దం శ్యామల-రాఘవ రెడ్డి నిలిచారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భీమారం సర్పంచ్ పదవికి పోటీ చేసిన శ్యామల-రాఘవ రెడ్డి,"గెలిచినా ఓడినా ప్రజల వెంటే ఉంటాం" అని ప్రజలకు ఇచ్చిన మాటను కార్యరూపంలో చూపించారు. ఎన్నికల సమయంలో అభివృద్ధి హామీలలో భాగంగా, ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ సహకారంతో భీమారం మండల కేంద్రానికి ఒక అంబులెన్స్‌ను సమకూర్చారు.ప్రారంభంలో ఆ అంబులెన్స్ ద్వారా భీమారం ప్రజలు జగిత్యాల, కోరుట్ల, కరీంనగర్ వంటి పట్టణాలకు వైద్య అవసరాల కోసం ప్రయోజనం పొందారు. 2024 డిసెంబర్ 31న జరిగిన ఓ ప్రమాదంలో బాధితుడిని జగిత్యాలకు తరలిస్తున్న సమయంలో అంబులెన్స్ భీమారం సమీపంలో బోల్తా పడింది. ఆ సంఘటనలో అంబులెన్స్‌లో ఉన్నవారికి స్వల్ప గాయాలయ్యాయి. దురదృష్టవశాత్తు మొదట ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి చెందారు.ఆ ఘటన తర్వాత అంబులెన్స్ మరమ్మత్తుల్లేక 2025 మొదటి నుండి మూలకు పడిపోయి ఉపయోగం లేకునే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన బద్దం శ్యామల-రాఘవ రెడ్డి, ఎన్నికల్లో గెలుపు సాధించలేకపోయినా నిరాశ చెందకుండా, అంబులెన్స్ మరమ్మత్తులకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను మరువకుండా, సుమారు లక్ష రూపాయల స్వంత ఖర్చుతో అంబులెన్స్‌కు మరమ్మత్తులు చేయించి, తిరిగి ప్రజల సేవకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సేవా మనసును గమనించిన గ్రామస్తులు, యువకులు, వివిధ కుల సంఘాల నాయకులు శ్యామల-రాఘవ రెడ్డి దంపతులను ప్రశంసించారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ "ఎన్నికల్లో గెలుపు కోసం హామీలు ఇవ్వడం అందరూ చేస్తారని గెలిచాక, ఓడిన వారు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.




## వార్త ప్రభావంతో కదిలిన వ్యవమిధషన్ భగీరథ అధికారుల తక్షణ స్పందన

భీమారం, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలపై మీడియా పోషించే పాత్రకు మరోసారి నిదర్శనంగా నిలిచింది"భగీరథ పైపుల నిర్వాకం – రెండు నెలలుగా వృథా అవుతున్న నీరు, నిలిచిపోయిన ఇల్లు నిర్మాణం" అనే "వార్త" కథనం సోమవారం ప్రచురితమైంది. దింతో మిషన్ భగీరథ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు.మిషన్ భగీరథ ఇంజనీర్ రాజాం ఆదేశాల మేరకు, సూపర్‌వైజర్ అంజయ్య పర్యవేక్షణలో లైన్మెన్ సురేష్‌తో పాటు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, పెడిమల్ల గంగాధర్ భూమిలో నుంచి వెళ్లిన భగీరథ పైపులను జాగ్రత్తగా తొలగించి మరమ్మత్తులు నిర్వహించారు. అనంతరం ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గంలో కొత్తగా పైపులు వేయడం ద్వారా నీటి వృథా నివారించడంతో పాటు, నిలిచిపోయిన ఇల్లు నిర్మాణానికి మార్గం సుగమం అయ్యింది. రెండు నెలలుగా పరిష్కారానికి నోచుకోని సమస్య, ఒక్క వార్త కథనం వల్ల అధికార యంత్రాంగాన్ని కదిలించింది. సమస్యను సత్వరమే పరిష్కరించిన మిషన్ భగీరథ అధికారులకు గ్రామస్తులు, భూమి యజమాని పెడిమల్ల గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా హితాన్ని దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా కథనం ప్రచురించిన వార్తాపత్రికకు కూడా ధన్యవాదాలు తెలిపారు.ఈ ఘటన ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా, అధికారులు ప్రజలు మధ్య సమన్వయం ఎంత అవసరమో చాటుతూ, భవిష్యత్తులోనూ ఇలాంటి స్పందనలే కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షి ంచారు

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ 22వ వార్డుకు చెందిన 30 మంది యువకులు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు పార్టీలోకి వచ్చిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ముఖ్యంగా యువత కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. యువత శక్తి బీఆర్ఎస్ పార్టీకి బలమని, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరింత మంది యువకులు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## బంగారు పథకం సాధించిన సన్ రైస్ విద్యార్థి డేవిడ్ అస్టిన్ పాల్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని పోరుమల్ల సన్ రైస్ పాఠశాల విద్యార్థి డేవిడ్ అస్టిన్ పాల్ బంగారు పథకం సాధించాడు. ప్రిన్సిపాల్ ఏడ్ వర్డ్ జోయల్ మాట్లాడుతూఆదివారం ఆదిలాబాద్లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ అండర్ 8 స్టాండింగ్ లాంగ్ జంప్ లో జగిత్యాల జిల్లాతరుపున బంగారు పథకం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పథకం సాధించిన విద్యార్థిని ఘనంగా సన్మానించారు. వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావుమాట్లాడుతూ భవిషత్తు లోమరిన్ని పథకాలు సాధించాలని, ఈ గెలుపుమారేందరికో స్ఫూర్తి దాయకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజక వర్గ కో కన్వీనర్ క్యాతం దశరథరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, సర్పంచ్ గుయ్యు అంజన్న, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పిఈటి దిలీప్ లు పాల్గొన్నారు.

## నూతన పద్మశాలి సంఘం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన డా.బోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు సోమవారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణిప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలవగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలాస పద్మశాలి సంఘం అధ్యక్షులు వాసం శివప్రసాద్ ఉపాధ్యక్షులు కుర్మా రమేష్, ప్రధాన కార్యదర్శి ఆడేపు గంగాధర్,కార్యవర్గ సభ్యులు పిన్నంశెట్టి లక్ష్మణ్, గుండేటి జలంధర్, వేముల శ్రీను, ఆడెపు రాజు గుండేటి వెంకటేష్,కుర్మా శంకర్, మనితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని జగిత్యాల టవర్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సీనియర్ నాయకులు న్యాయవాది అక్కినపెల్లి కాశీనాధం తదితరులు ఆయనను స్మరించుకొని నివాళులు అర్పించారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కొండ శ్రీధర్ ,సమ నారాయణ రెడ్డి ,భార్గవ్ రామ్ ,జున్ను మల్లయ్య మగాడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 134 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 34 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్మోహన్, పట్టణ నాయకులు గిరి నాగభూషణం ,అడువల జ్యోతి లక్ష్మణ్,గట్టు సతీష్,దామోదర్ రావు,చెట్పల్లి సుధాకర్,క్యాదసు నాగయ్యా,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూజగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమం పథకాలు అమలు అవుతున్నాయి.పట్టణంలో త్వరలో 50పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం కానుంది. అతి త్వరలో 204 కోట్ల తో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ...రాష్ట్ర సర్కార్ విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించింది...5 కోట్ల తో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.జిల్లా కేంద్రంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ మంజూరు తో వృత్తి విద్యా విద్యార్థులకు చాలా ఉపయోగం .పట్టణంలో నీటి కొరతకు నూతన ట్యాంక్ ల నిర్మాణం చేపట్టడం జరిగింది ముఖ్యమంత్రి గారి చొరవతో జగిత్యాలకు 62.5 కోట్ల నిధులు మంజూరు కాగా మౌలిక సదుపాయాలు కల్పన కి కృషి చేస్తాం...వచ్చే నెల నుండి పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపిల్లలకు వరం

### రాజకీయాలకు అతీతంగా సర్పంచులు అభివృద్ధిలో పాల్పంచుకోవాలి..

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్..

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బీర్పూర్ మండలానికి చెందిన పేదింటి ఆడపిల్లలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని మొత్తం 30 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 30 లక్షల మూడు వేల రూపాయల విలువ గల చెక్కులను మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపిల్లలకు వరం లాంటిదని పేర్కొన్నారు. మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచులు పార్టీల కతీతంగా ఐక్యంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేసుకోవాలని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. కళ్యాణ లక్ష్మి పథకం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి డాక్టర్ సంజయ్ కుమార్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం.ఆర్.ఓ సుజాత, ఎంపీడీఓ భీమేష్,గిరిదవర్లు శ్రీనివాస్, రాహూల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రామచంద్రరావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

### జగిత్యాల పట్టణంలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు.

### కలెక్టరేట్లో వడ్డీ లేని ఋణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు938 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2,98,40,444 కోట్ల రూపాయల జంబో చెక్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పంపిణీ చేశారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వడ్డీ లేని ఋణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో



భాగంగా మహిళలను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తుంది. ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది.ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది . మహిళలకు కు నైపుణ్య శిక్షణ, సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో పూర్తికాబోతున్నదని తెలుపారు. మహిళలను ఆర్థికంగా స్వావలంబన చేయడం మరియు పేదరికాన్ని తగ్గించడం కోసం ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ పథకం ప్రధానంగా స్వయం సహాయక సంఘాల ద్వారా అమలులో ఉంది. ఈ పథకం ముఖ్య లక్ష్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారాలు మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం. వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారమేకుండా తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించగలుగుతున్నారు. ఈ రుణాలను కిరాణా దుకాణాలు, పాడి పరిశ్రమ, పశుపోషణ, వ్యవసాయ అనుబంధ కార్యకలా పాలు, హస్తకళలు, కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం వినియోగిస్తారు. దీనివల్ల మహిళల ఆదాయం పెరిగి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, నాయకత్వ గుణాలు అభివృద్ధి చెందుతాయి సమాజంలో మహిళల స్థానం బలపడుతుంది. ఈ విధంగా ఈ పథకం మహిళా సాధికారతకు మరియు సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోంది. మహిళలకు శిక్షణ మరియు సమావేశాల నిర్వహణ కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా త్వరలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం పాటుపడుతూ బ్యాంకుల ద్వారా అత్యధికంగా ఋణాలు అందిస్తుంది. మెప్మాల ఆద్వర్యంలో వడ్డీ లేని ఋణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం. మహిళలు తమ స్వశక్తితో ఎదిగి ఉద్యోగాలు కల్పించే స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు . మహిళలకు శిక్షణ మరియు సమావేశాల నిర్వహణ కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా త్వరలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వం లక్ష్యంలో భాగంగా మన జగిత్యాల జిల్లాలో మహిళా సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది . ఇదే స్ఫూర్తి తో మహిళలు వివధ రంగాల్లో మరింతగా సక్సెస్ కావాలని కోరారు. అనంతరం జగిత్యాల పట్టణంలోని 938 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2,98,40,444 కోట్ల రూపాయల జంబో చెక్ ను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మరియు వడ్డీలేని రుణాలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లకు మహిళలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏ.వో మెప్మా శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అద్యక్షురాలు, జిల్లా సమాఖ్య సభ్యులు, వివిధ పట్టణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు, మెప్మా సిబ్బంది, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ మాట్ ప్రాజెక్టుకు మూలరాంపూర్ పేరు పెట్టాలి

బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బద్దం గంగాధర్ రెడ్డి.

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** నిర్మల్, జగిత్యాల రెండు జిల్లాల సరిహద్దున మూలరాంపూర్ శివారులోని గోదావరి నదిపై నిర్మించిన సదర్ మాట్ డ్యామ్ కు పొన్కల్ తోపాటు మూలారంపూర్ గ్రామం పేరు కలిపి పెట్టాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ బద్దం గంగాధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గుడేటి కాపు సంఘ భవనంలో బిజెపి పార్టీ మండల నాయకులతో కలిసి సోమవారం బద్దం గంగాధర్ విలేకరుల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదర్ మాట్ డ్యాములో ములరాంపూర్ గ్రామానికి చెందిన రైతుల భూములు 50 వరకు కోల్పోయారని, డ్యాముకు మూలాంపూర్ పేరును కూడా పెట్టాలని, డ్యాములో భూములు కోల్పోయిన రైతులకు రాయల్టీ ఇన్కమ్ అందించడంతోపాటు ఈ ప్రాంత రైతులకు ప్రాజెక్టు ద్వారా ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో డ్యామ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, ప్రాజెక్టులోని 52వ గేటు ద్వారా గంగనాల ప్రాజెక్టుకు నీరు వెళ్లాల్సి ఉండగా ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గేటు ముందట పెద్ద పెద్ద బండారాలు వేయడంతో గంగానాల ప్రాజెక్టుల్లోనికి నీళ్ల వెళ్లకుండా అడ్డుగా ఉన్నాయి. దీంతో గంగనాల ప్రాజెక్టు పరిధిలోని ఇబ్రహీంపట్నంలోని కొన్ని గ్రామాలు, మల్లాపూర్ గ్రామంలోని కొన్ని గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదర్ మాట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారని తెలిసి ప్రాజెక్టు వద్దకు గంగానాల ఆయకట్టు పరిధిలోని మూలరాంపూర్, వేముల కుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మల్లాపూర్ మండలంలోని రైతులు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యను విన్నవించుకుందామని వెళ్లగా, ప్రాజెక్టు వద్ద కందకాన్ని తవ్వి రైతులను, మీడియాను అటు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా తప్పు



పట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం గంగానాల ప్రాజెక్టుకు నీటిని అందించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా ప్రాజెక్టు డిజైన్ లోపంతో బ్యాక్ వాటర్ తో ఎర్దండి గోదావరి నది ఒడ్డున రైతుల భూములు నీట మునిగి తీవ్రంగా పంటలు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరా లక్ష రూపాయలు పంట నష్ట పరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఈ సమస్యను నిజామాబాద్ యంపి ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకువెళ్లి సదర్ మార్ట్ ప్రాజెక్టు వద్ద రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, దళిత మోర్చా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల బిజెపి పార్టీ కార్యదర్శి గుండేటి సతీష్, పసునూరి మారుతి, బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ పుస్తె మహేందర్, మాజీ ఉప సర్పంచ్ గూడ రామ్ రెడ్డి, కుంభాల లింగారెడ్డి, ఐ జి రెడ్డి, గడ్డం మహేష్, అక్క పెల్లి జలంధర్, మాలెపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



# అండగా ఉంటాం ధైర్యంగా ఉండండి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



**ఇబ్రహీంపట్నం ,ప్రభాతవార్త :** ఇటీవల మరణించిన, ప్రమాదవశాత్తు గాయపడిన వారి కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పరామర్శించి అండగా ఉంటాం ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సోమవారం మండలం లోని తిమ్మపూర్, ఇబ్రహీంపట్నం, వర్షకొండ, కోమటి కొండాపూర్ గ్రామాల్లో పర్యటించి ఇటీవలే మరణించిన, ప్రమాదవశాత్తూ గాయపడిన పలు ఆత్మీయ కుటుంబా లను ఎమ్మెల్యే పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలాల దశరథరెడ్డి, ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, గోపిడి లక్పతి రెడ్డి, నోముల రంజిత్ రెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ టియుటిఎస్ డైరీ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి మధు చేతుల మీదుగా పిఆర్ టియు టీఎస్ 2026 డైరీని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతు ఉపాధ్యా యుల సర్వీస్ రూల్స్ కు సంబంధించి జీవోలతో ఉపయోగ కరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మన చిన్నయ్య, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ సాగు సందర్శనకు తరలిన జిల్లా రైతులు

జెండా ఊపి బస్సును ప్రారంభించిన

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త** ఆయిల్ ఫాం సాగు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శనకు జిల్లాలోని పలు మండలాల నుంచి రైతులు సోమవారం తరలి వెళ్లే బస్ యాత్రను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ఒక ప్రణాళిక ప్రకారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశాలు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో నిర్వహించారు. అలాగే జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులకు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలు వ్యక్తిగతంగా కేటాయించారు. ఒక్కో పీఏసీఎస్ పరిధిలో దాని సీఈవో 100 ఎకరాలు సాగులోకి తీసుకురావాలని, మండల వ్యవసాయ అధికారికి 20 ఎకరాలు, సహాయ వ్యవసాయ అధికారికి 50 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు 200 ఎకరాల చొప్పున సాగు విస్తీర్ణం లక్ష్యమని నిర్ణయించారు. అలాగే బోయినపల్లి మండల కేంద్రంలో ఆయిల్ పామ్ సాగుతో లాభాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఏ ఏ పంట వేస్తే ఎంత దిగుబడి, లాభాలు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు తరలిస్తామని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయం సముదాయం నుంచి సోమవారం సాయంత్రం జిల్లాలోని బోయినపల్లి, ఇల్లంతకుంట ఇతర మండలాల నుంచి దాదాపు 50 మంది రైతులను కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేటకు తరలి వెళ్తుండగా, ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు. రైతులు సాగు విధానం, లాభాలు ఇతర అన్ని అంశాలు తెలుసుకోవాలని వాటిని తాము సాగు చేయనున్న చోట అవలంబించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఉద్యానవన శాఖ అధికారులు గోవర్ధన్, లోకేష్ తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

జిల్లా రవాణా శాఖ సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి పృథ్వీరాజు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవ గాహన కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ సహాయక మోటారు వాహన ముల తనిఖీ అధికారి పృథ్వీరాజు అన్నారు. రహదారి భద్రత మాసోత్స వాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశాను సారం సోమవారం సిరిసిల్ల విద్యానగర్ లోనీ జిల్లా రవాణా కార్యాలయం లో కార్యాలయానికి విచ్చేసిన సుమారు 150 మంది వాహనదారులతో రోడ్డు భద్రత గురించి వివరించారు. రోడ్డుపై వాహనంలను నడుపు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నియమ నిబంధనలు సూచించారు. రోడ్డుపై రవాణా శాఖ అధికారులు విధించే జరిమానాలు గురించి క్లుప్తంగా వివరించినారు. వాహనదారులతోరోడ్డు భద్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ సిరిసిల్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** సిరిసిల్ల వేములవాడ మున్సి పల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వేములవాడ సిరిసిల్ల మున్సి పల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పనిచేయాలన్నారు.గత ప్రభుత్వం కార్మిక ధార్మికు క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను విస్మరించిందన్నారు.నేతన్నలకు సుమారు కేటీఆర్ 300 కోట్లు బకాయిలు పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు.రాష్ట్రంలో మహిళలకు ఇచ్చే ఇందిరమ్మ చీర సిరిసిల్లలో తయారీతో నేత కార్మికులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నేతన్నల 30 సంవత్సరాల కల యరన్ డిపో కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిందని పేర్కొన్నారు.సిరిసిల్లలో నేత పరిశ్రమను మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభున్నత్వ పట్టాలు ఎక్కించిందన్నారు.సిరిసిల్ల ప్రజలకు కేటీఆర్ తన చర్మం ఒలచి చెప్పులు కుట్టిస్తాను అంటూ నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారన్నారు. నిన్న భీముని మల్లారెడ్డి కి పోతే ప్రజలు బ్రిడ్జి నిర్మాణం కోసం విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. కేటీఆర్ యువరాజుగ ఉండి కనీసం గ్రామాల్లోబ్రిడ్జి నిర్మాణం చెయ్యలేక పోయారని విమర్శించారు. మీ బావ రంగనాయక సాగర్



పూర్తి చేసుకున్నాడు కానీ కేటీఆర్ ఎగువ మానేరు ఎందుకు పూర్తి చేయలేదు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటే జిల్లా అభివృద్ధి ఆగదు అని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సుమారు 1000 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేసీఆర్ నా లగ్గం రాజన్న చెంత అయ్యింది ఏటా 100 కోట్లు ఇస్తానని మోసం చేశారని అన్నారు. మూడవ బ్రిడ్జి లేకున్నా ఉన్నట్లు వీడియోల్లో చూపించడం జరిగిందన్నారు. నేడు మూడవ బ్రిడ్జి నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. సిరిసిల్లలో భారీ వర్షం పడితే నిండా మునుగుతుందని, కెటిఆర్ 10 ఏళ్లలో చేసిన అభివృద్ధి ఇదేనా అని ఎద్దేవా చేశారు .మున్సి పల్ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని అన్నారు.ప్రతి వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేల కృషి చేయాలన్నారు. వేములవాడ సిరిసిల్ల మున్సి పల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ , నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, కాముని వనిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# జిల్లెల్ల రాముని బండ భక్త జనసంద్రం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో సీతారామస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలు,వేలాది భక్తుల మధ్య కన్నుల పండువగ సీతారాముల కళ్యాణ వేడుక జరిగింది. సీతారాముల స్వామివారిని భక్తులు,గ్రామస్తులు దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసి,మొక్కులు సమర్పించారు.అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నాయకులుప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాముని బండ పై జరుగుతున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికిమాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండరపు కృష్ణారెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్,జక్కుల నాగరాజు, వలకొండ



వేణుగోపాలరావు,నవీన్ రావు,మోతే మహేష్ లు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్,సీతారాముల ఆలయ కమిటీ అధ్యక్షులు మాదారపు సత్తిరెడ్డి,ఉప సర్పంచ్ కరుణాకర్,మాజీ సర్పంచ్ మాట్ల మధు,మాజీ ఎంపిటీసీ వెంకట్రావు,మాజీ ఫ్యాక్స్ ఛైర్మన్ విజయేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి,మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ అనిల్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గీసా నర్సయ్య,అబ్బాడి తిరుపతి రెడ్డి,కోమిటి రాజిరెడ్డి,తుపాకుల సత్తయ్య,బోల్గం శ్రీనివాస్ గౌడ్,నర్రా శ్రీనివాస్ రెడ్డి,కొత్తపెల్లి శ్రీనివాస్,బండి శ్రీను,సంజీవ్ రెడ్డివార్డు సభ్యులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 26న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి



ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపోందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే 202526 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు), భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ/పురుష అభ్యర్థులు ఆన్లైన్లో ఈ నెల 30



వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 8న నిర్ణీత సెంటర్ లో ఆఫ్ లైన్ లో ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 83413 87700లో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మల్లేశం తదితరులు ఉన్నారు.

# మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: మోడల్ సోలార్ విలేజ్ జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపికకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) ద్వారా అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన ( పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన) కింద జిల్లాలో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఎక్కువ వినియోగిస్తున్న గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్గా అభివృద్ధి చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రెడ్కో, డీఆర్డీఓ, డీపీఓ సెస్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సంపూర్ణ సోలరైజేషన్, స్వచ్ఛ శక్తి వినియోగం, శక్తి స్వయం సమృద్ధిని ప్రదర్శించడమే ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు.ఎంఎన్ఆర్ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లాస్థాయి కమిటీ ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుకు ఎంపిక చేస్తుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలుకు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్)ను నియమించారని వివరించారు ఎంపిక చేసిన గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి కార్యాలయాలకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గించేందుకు సోలార్ పవర్ ఉపయోగపడుతుందని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.122.38 లక్షలు కాగా, ఇందులో రూ.100 లక్షలను కేంద్ర ఆర్థిక సహాయంగా ఎంఎన్ఆర్ఈ నుంచి కోరుతున్నారని, మిగితా రూ.22.38 లక్షలను గ్రామ పంచాయతీ వాటాగా సమకూర్చనున్నారని రెడ్కో అధికారులు వివరించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, రెడ్కో అధికారి లక్షీ ్మ కాంతరావు, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి , ఎల్డీఎం మల్లికార్జున రావు, డీపీఓ కార్యాలయ ఏవో నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు దమ్మన్నపేట విద్యార్థిని ఎంపిక

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



దక్షి ణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈరబోయిన నందిని ఎంపికైంది. సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని గాడియన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న దక్షి ణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 9వ తరగతి చదువుతున్న నందిని, గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ మార్గదర్శకంలో తయారు చేసిన వినూత్న ఆవిష్కరణ "స్మార్ట్ రోడ్ కోన్" ను ప్రదర్శించనుంది. ట్రాఫిక్ సమస్యలు, వాహనాల వల్ల వచ్చే కాలుష్యం, వేసవిలో రోడ్లపై పెరిగే ఉష్ణోగ్రతలు వంటి సామాజిక సమస్యలకు పరిష్కారంగా ఈ స్మార్ట్ రోడ్ కోన్ రూపొందించబడింది. తక్కువ నీటితో రోడ్డు ఉష్ణోగ్రతను తగ్గించడం, ట్రాఫిక్ నియంత్రణలో సహాయపడటం వంటి విశిష్ట లక్షణాలు ఈ ఆవిష్కరణలో ఉన్నాయి. ఈ నెల 7, 8, 9 తేదీలలో కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో నందిని తన ప్రతిభను చాటి ప్రథమ స్థానం సాధించి దక్షి ణ భారత స్థాయి పోటీలకు ఎంపికయింది. ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో దక్షి ణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి వచ్చిన ఉత్తమ ఆవిష్కరణలతో పాటు నందిని తన ప్రాజెక్టను ప్రదర్శించనుంది.గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని చదువుతూ ఈ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని కొనియాడారు. ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు విద్యార్థి, గైడ్ టీచర్ ను ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 26న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 109 దరఖాస్తులను ఇంచార్జ్ కలెక్టర్ స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిహారం చెక్కు అందించిన ఇంచార్జి కలెక్టర్సెర్ప్ లో సీసీ గా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు.ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ గీత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, స్త్రీనిధి ఆర్ఎం భూ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**పంచాయతీ రాజ్ చట్టాలపై, పరిపాలనపై**

**సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నూతన సర్పంచులకు పలు సూచనలు అందించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన ను అందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు సలహాలు సూచనలు ఇచ్చారుసోమవారం జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు న్యాక్ సెంటర్ (నూకపల్లి,జగిత్యాల) యందు 5 రోజుల శిక్షణ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూగ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులుగా ఎన్నికైన ప్రతిఒక్కరూ దీనిని ఒక సువర్ణవకాశంగా భావించి సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు.వచ్చే ఐదేళ్లలో పాలనపరంగా అభివృద్ధి, పరిపాలన అంశాల్లో మీ మార్క్ ఉండేలా భవిష్యత్తులో మీ పేరు చిరస్థాయిగా ఉండేలా గ్రామాలను అభివృద్ధి పరచాలని సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచు లు అర్దం చేసుకోవాలని అన్నారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు,పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచలంటే పాలనపరంగా ఏం కావాలో ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొనడం ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. శిక్షణ కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో హాజరయ్యి శిక్షణ పొందిన నిపుణుల సమక్షంలో కూలంకషంగా శిక్షణ పొందాలన్నారు. పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సి న నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సా హకాలు , నిధులు అందిస్తాయని సదరు నిధులు మన గ్రామంలో సరైన విధంగా ఉపయోగించి అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 మరియు నియమ నిబంధనల కరదీపిక ప్రకారం సర్పంచులు 14 రకాల రిజిస్టర్లు నిర్వహణ ,సక్రమంగా గ్రామసభల నిర్వహణ, అలాగే చట్టంలో పొందుపరిచిన అన్ని రకాల నిబంధనలు గ్రామ పంచాయతీ లో పాటించాలి అని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాల నకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు , చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. గతంలో ప్రారంభించిన నర్స రీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు మరియు క్రీడా ప్రాంగణాలు లాంటి వాటిని కూడా ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు.గ్రామాల్లో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులను అలాగే ఇతర అధికారులను సమన్వయం చేసుకొని సుపరిపాలన అందించాలని, ఆయా గ్రామాలని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, సమావేశం మినిట్స్, ఖర్చు పద్దుల వివరాలను సక్రమంగా ఉండే విధంగా పరిశీలించాలన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌళిక సౌకర్యాలను అందించే విధంగా చర్యలు తీసుకొని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని మీ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా మీ మార్క్ పరిపాలన అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, జిల్లా డిప్యూటీ సిఈవో పి. నరేష్, శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, ఎంపిడివోలు, ఎంపివోలు, టివోటీలు, సంబంధిత అధికారులు, డిపివో కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె ( ఐజెయూ) కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె ( ఐజెయూ) కార్యవర్గ సభ్యులందరికి ఎమ్మెల్సీ రమణ శుభాకాంక్షలు తెలిపి కండువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల ను వెలికి తీస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.అలాగే తాను మండలిలో పాత్రికేయులకు కేసీఆర్ సర్కార్ లో కేటాయించిన మాదిరిగానే అక్రిడిటిటేషన్ లు ఇవ్వాలని కోరానని గుర్తు చేస్తూ, అర్హులైన వారందరికీ గుర్తింపు కార్డులతో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, ఆర్థిక సహాయం అందించాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ రమణతోపాటు బిఆర్ఎస్ నాయకులు సాగర్ రావు, మల్లారెడ్డి, శేఖర్, సర్వేశ్వర్, పాల్గొనగా, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, మల్లేశం, శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి,గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి,సామ మహేష్, వాసం రఘు కుమార్,కట్కూరి సంతోష్ కుమార్, డిండిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఇటుక బట్టీ నిర్వహణ

**పంట పొలాలకు నష్టం**

**ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

**ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారాం గ్రామంలో ప్రభుత్వ భూములను, నాళాలను మరియు ప్రైవేటు వ్యక్తుల స్థలాలను ఆక్రమించి జగిత్యాల పట్టణం లోని గోవింద్ పల్లెకు చెందిన భారతపు శేఖర్ అనే వ్యక్తి ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడనీ సోమవారం ప్రజావాణి లో తిరుపతి, కుదుతుల దేవయ్యా, తిరుపతి రావు, కొండపల్కల రవీందర్ రావు, కమలాకర్ రావు, ఇరిశెట్టి తిరుపతి, అమృత ,బక్కశెట్టి మహేష్ తదితరులు ప్రజావాణి లో పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల నుండి వచ్చే దుమ్ముదూలి వలన పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందాని అంతేకాకుండా కల్వర్టులను ఆక్రమించి మట్టి పోయడంతో వర్షాకాలం అవి నిండుకొని పంట పొలాలు నీటిలో మునిగిపోతున్నాయన్నారు.పంటలు చేతికి రాని పరిస్థితి నెలకొందనీ అన్నారుగతంలో ప్రజావాణిలో మరియు మల్యాల తహసిల్దార్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని రైతులను బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు కూడా ఫిర్యాదు చేసిన పలితం లేదన్నారు. ఇటుక బట్టి దౌర్జన్యం ను అడ్డుకొని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుంది

**బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల**

**హక్కులను కాలరాస్తుంది**

**వీబిజి రామ్ జి చట్టాన్ని తక్షణమే**

**రద్దు చెయ్యాలి**

**జిల్లా మహిళా కాంగ్రెస్**

**అధ్యక్షురాలు తాటిపర్తి**

**విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్రంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కులీల హక్కులను కాలరాస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ౄ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించిన సమావేశం కూ ఆమె హాజరయ్యారు. ఈ సమావేశం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరించాలని, దానికోసం క్షేత్రస్తాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీబిజి రామ్ జి పథకం ద్వారా కూలీలకు జరుగుతున్నా అన్యాయం ను వివరించాలని జాతీయ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఆల్కలాంబ, మొగిలి సునీతా రావు లు సూచించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉపాధి కూలీల వివరాలు, జాబ్ కార్డుదారుల వివరాలపై దృష్టి సారించాలని, అలాగే జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీల తో సమావేశం అయ్యి, కేంద్రా ప్రభుత్వం నిరంకుశ విధానాలను, మహాత్మా గాంధీ పేరు తొలగించడం వంటి విషయాలను వివరించి చెప్పాలన్నారు. ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనాలు గతంలో 100 శాతం కేంద్రం భరించేది అని, ప్రస్తుతం బిజెపి చట్టం సవరించి 60శాతం నిధులు మాత్రమే ఇస్తూ, రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారం మోపుతుందని దీనివల్ల రాష్ట్రం పై ఆర్థిక భారం పడితే వేతనలా చెల్లింపులు జాప్యం అయ్యే పరిస్థితి నెలకొంటుందని కూలీలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందనే విషయాన్నీ కూలీలకూ ఈ సమావేశం ద్వారా చెప్పాలన్నారు. గతంలో క్రమం తప్పకుండ గ్రామ పంచాయతీ లకు నిధులు ఉండేవని, కేంద్రం తెచ్చినా కొత్త పథకంతో ప్రమాణలా ఆధారంగా నిధులు కేటాయిం పు జరుగుతుందని, అలాగే డిజిటల్ విధానం అమలు చెయ్యడం తో ఆ సౌకర్యం లేని నిరుపేదలు ఇబ్బంది పడుతారానే విషయాన్ని వారికి అర్థం అయ్యేలా తెలుపలన్నారు. కూలీలను ఇబ్బందికీ గురి చేసే ఈ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పూర్వ విదనం లోనే అమలు చెయ్యాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు. మహిళా కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర బాధ్యులు ఆల్క లంబ, మొగిలి సునీతా రావు ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి కూలీలకు వివరిస్తామని విజయలక్ష్మి ౄ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.



## రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని రాజరాజేశ్వర డిగ్రీ,పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను కలెక్టర్





పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల తెలుగు విభాగం సహకారంతో సహకారంతో సోమ, మంగళవారాల్లో ఈ కార్టూన్ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలకు చెందిన వివిధ కార్టూనిస్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. యువతను కార్టూనిస్టులుగా ప్రోత్సహించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్టూనిస్టులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, రిప్రెజెంటివ్ పర్సన్ కళ్యాణం శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగం అధ్యాపకులు, కార్టూనిస్టులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కలు నాటాలి..

### సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షురాలు పొన్నం సునీత అనిల్ గౌడ్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఇంటింటికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరి రక్షి ంచాల్సిన బాధ్యత మన అందరిదని తిమ్మాపూర్ సర్పంచ్ ల ఫోరమ్ మండల




అధ్యక్షురాలు,మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ అన్నారు. సోమవారం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు మన్నెంపల్లి గ్రామం లో హరితహారం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమం సర్పంచ్ పొన్నం సునీత ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంట్లో మొక్కలు నాటి వాటిని పరి రక్షి ంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బూడిద కిషోర్, కార్యదర్శి, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులచే డిఫెన్స్ డ్రైవింగ్ ప్రతిజ్ఞ

### సీఐ జి సదన్ కుమార్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముల్కనూరు మోడల్ స్కూల్ విద్యార్థులు రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



సోమవారం రోజున డిఫెన్స్ డ్రైవింగ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సదన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు, డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మైనర్ టూవీలర్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదాలను గూర్చి వివరిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీధర్ గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , ఏ ఎస్సై తిరుపతి, సిబ్బంది ఖలీల్ అహ్మద్, రంజిత్,ఉపాధ్యాయులు ఏ.సురేందర్ ఎస్ కే ఆసిఫ్ అలీ, రమ్య యాదవ్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వార్తకు స్పందన
## మిడ్ మానేరు కాలువ నీటి విడుదల

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లోని రైతులు గత కొద్ది రోజుల నుండి ఎదిరి చూస్తున్న మిడ్ మానేరు కాలువ సాగు నీరు ఎట్టకేలకు సోమవారం రోజున తోటపల్లి రిజర్వాయర్ నుండి, ఇందుర్తి కేనాల్ వద్ద ఉదయం పది గంటలకు విడుదల చేశారు. “మిడ్ మానేరు కాలువ నీటి విడుదల ఎప్పుడు“ అనే శీర్షికన వార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో నీటి సరఫరా కోసం శ్రమించి రైతులకు శుభవార్త చెప్పారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు, లీడర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు ఈఈ ఎం ఏ రఫీ, డీఈ ఎం మధు, ఏ డబ్ల్యూఈ ఏ అజీజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఇందుర్తి సర్పంచ్ చింతపూల నరేందర్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, నాయకులు పూదరి వేణుగోపాల్ గౌడ్, రామిరెడ్డి, బాబుమియా, మధు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణుకుంట గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఎలుక ఆంజనేయులు సోమవారం తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం సదన్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువ తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మాజీ వైస్ యం పీపీ ల్యాగల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## ముదిమాణిక్యం లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### సర్పంచ్ బోయిని రమేష్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామం లో రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా వచ్చి రక్త పరీక్షలు, ఇతర వ్యాధి గ్రస్తులు వారికి సంబంధించిన వివిధ పరీక్షలు నిర్వహించి టాబ్లెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ కుమార్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు పుష్పలత, సునీత, మంజుల, రాజేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి నుండి ఇసుక తరలింపు....

### -- పనులు అడ్డుకున్న కొండపాక గ్రామస్థులు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి మానేరు నది ఇసుక క్వారీ పనులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా తరలిస్తున్నారని కొండపాక గ్రామస్థులు ఇసుక తరలింపు పనులు అడ్డుకున్నారు. వివరాల మేరకు



పోతిరెడ్డిపల్లి మానేరు నది నుంచి ప్రభుత్వ అనుమతితో గత రెండు సంవత్సరాలుగా ఇసుక తరలిస్తున్నారు కాని పోతిరెడ్డిపల్లి శివారు పరిధి నుంచి ఇసుక తీయాల్సి ఉండగా పరిధి దాటి కొండపాక పరిధిలోకి వచ్చి ఇష్టానుసారంగా ఇసుక తోడుతున్నారని సోమవారం కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామితో పాటు గ్రామస్థులు వచ్చి ఇసుక తరలింపును అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోతిరెడ్డిపల్లి పరిధి కాకుండా కొండపాక పరధిలోకి రావడమే గాక, ఇష్టానుసారంగా లోతు ఎక్కువగా తీస్తున్నారని, దీంతో బావులు, పైపులు ధ్వంసం అవుతున్నాయని క్వారీ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. సంబంధిత అధికారులు వచ్చి అనుమతి ఇచ్చిన హద్దులు చూపించే వరకు ఇసుక రవాణా ఆపాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆర్ఐ రవి సంబంధిత అధికారులు వచ్చి హద్దులు చూపే వరకు పనులు ఆపాలని వారికి చెప్పారు. దీంతో ఇసుక రవాణా పనులు నిలిచిపోయాయి.

## ఉపాధి హామీ పథకం పనుల్లో జాప్యం వద్దు

### -- గ్రామస్థాయి సిబ్బందికి కఠిన ఆదేశాలు...

### -- ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఉపాధి హామీ పథకం పనుల్లో జాప్యం వద్దని, గ్రామస్థాయి సిబ్బందికి కఠిన ఆదేశాలను ఎంపిడివో బాబు జారీ చేశారు. కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు శంభునిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న నర్సరీని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు చేశారు. అన్ని గ్రామాలలో నర్సరీల యందు ఎర్ర మట్టి తెప్పించి, బ్యాగులు నింపి, విత్తనాలు సేకరించి వేయాలని, రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి గ్రామంలో కనీసం 50 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు ప్రతిరోజు కల్పించాలని, ప్రతి క్షేత్ర సహాయకుడు వారి గ్రామములో ఈ సంవత్సరం మార్చి 31 వరకు 7000 పని దినాలు ఉపాధి హామీ కూలీలకు కల్పించాలని తెలిపారు. నర్సరీలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఏర్పాటు చేయని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామస్థాయి సిబ్బంది స్పందించకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు నర్సరీని పరిశీలించి, 15 రోజులలో ప్రతి బ్యాగులో మొక్క మొలచి ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంలో శంభునిపల్లి గ్రామ క్షేత్ర సహాయకుడు మోడెం తిరుపతి, వన సేవకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రైల్వే అధికారుల నిర్లక్ష్యం... ప్రయాణికులకు శాపం..

### భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌కు బదులు..

### దక్షిణ ఎక్స్‌ప్రెస్ బోర్డు డిస్‌ప్లే..

### రైలు ఎక్కలేకపోయిన ప్రయాణికులు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

అన్ని ప్రభుత్వ శాఖలతో పాటు తప్పిదాలు దొర్లడంలో మేము ఏమన్న తక్కువ అనుకున్నారో.. ఏమో..? రైల్వే ఉన్నాతాధికారులు సోమవారం సికింద్రాబాద్ -బలార్షా సెక్షన్‌ల మధ్య జరిగిన సంఘటన రైల్వే అధికారుల నిర్లక్ష్యానికి సుమారు రెండు వందల మంది ప్రయాణికులు రైలు ఎక్కలేకపోయారు. దీనితో ఆగ్రహించిన ప్రయాణికులు సికింద్రాబాద్ డివిజన్ రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సిర్పూర్ కాగజ్‌నగర్ నుండి సికింద్రాబాద్ వెళ్లవల్సిన భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ 17234 నెంబర్ గల రైలు ఉదయం 6.30ని॥లకు జమ్మికుంటకు రావల్సి ఉంది. అరగంట ఆలస్యంతో జమ్మికుంట రెండోవ నెంబర్ ఫ్లాట్‌ఫాంపైకి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ వచ్చినప్పటికి ఫ్లాట్‌ఫాంపై రైలుబోగిల స్టేటస్ రైలు నెంబర్ తప్పుగా డిస్‌ప్లే జరిగింది. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో హజ్రత్ నిజామొద్దిన్ నుండి హైద్రాబాద్ వెళ్లవల్సిన దక్షిణ ఎక్స్‌ప్రెస్ 12722 నెంబర్ డిస్‌ప్లే కావడంతో చాలా మంది వందలాది మంది రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌గా భావించి ఆ రైలుబండిని ఎక్కలేకపోయారు. వచ్చి ఫ్లాట్‌ఫాంపై ఆగి వెళ్లిపోయిన రైలుబండి భాగ్యనగర్ అని తెలుసుకున్న ప్రయాణికులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. అప్పటికి రెండోవ నెంబర్ ఫ్లాట్‌ఫాంపై దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ బోగిల స్టేటస్ అలాగే డిస్‌ప్లే అయి ఉండడంతో ఆగ్రహించిన ప్రయాణికులు జమ్మికుంట రైల్వే స్టేషన్ మాస్టర్‌ను జరిగిన సంఘటన సంఘటనపై ప్రశ్నించగా ఆయన నుండి సరైన సమాధానం రాకపోవడంతో వందమందికిపైగా ప్రయాణికులు సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్, డిఆర్‌ఎంలకు జరిగిన సంఘటనలపై ఫిర్యాదు చేసారు. ఈ అజాగ్రత్త వల్ల రెండు వందల మంది ప్రయాణికులు చేసుకున్న రిజర్వేషన్‌లు వృదా కావడమే కాక, సంక్రాంతి సెలవుల తర్వాత ఉద్యోగాలకు వెళ్లవల్సిన వారు రైలుబండి సమాచారం లేకుండా వెళ్లిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. రెండు వందల మంది ప్రయాణికుల టికెట్ల సొమ్ము రైల్వే సంస్థ అన్యాక్రాంతంగా సొమ్ము కాజేసిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇంత పెద్ద రైల్వేస్టేషన్‌లో కంప్యూటర్ సిస్టంలో నడిచే రైల్వే వివరాలు వచ్చి, పోయే రైలు బండ్ల రాకపోకలు, బండి నెంబర్‌లు, పారదర్శకంగా ఫ్లాట్‌ఫాంపై రైల్వేస్టేషన్‌లో 10నిమిషాల పాటు అనౌన్స్‌మెంట్ చేయవల్సిన రైల్వేశాఖ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. రైల్వే అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది.




# హుజూరాబాద్ వార్త

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణ కార్యక్రమం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కొడమగుళ్ళ నంద కిషోరాచార్యులు ఆలయంలో స్వామివారికి బేరి పూజ, దేవత ప్రబోధకి, అగ్ని ప్రతిష్ట, హవనములను నిర్వహించారు. అలాగే శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు నందకిషో రాచార్యులు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లను ఆలయ కమిటీ చేసినట్లు సత్తయ్య, సురేందర్ తెలిపారు.



## అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

### కూడికలతో.. హోరెత్తుతున రెండు మున్సిపాలిటీలు..

### ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్‌తో పాటు పలువురు పాత్రికేయుల చేరిక..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ముందస్తుగానే రిజర్వేషన్లు ఖాయం కావడంతో వార్డు కౌన్సిలర్లుగా పోటిచేసే అశవాహుల సంఖ్య ఘనణీయంగా పెరిగింది. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్‌తో పాటు ఇద్దరు సీనియర్ పాత్రికేయులు పంతాటి రవీందర్, ఒగ్గు రమేష్‌లు మరో పాత్రికేయుని సతీమణితో పాటు హుజురాబాద్, జమ్మికుంట పలు వార్డులకు చెందిన నాయకులు సింగాపూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సమక్షంలో కండువాలు కప్పుకుని అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి పనులకు విద్యావంతులు, మేధావులు, డాక్టర్లు, పాత్రికేయులు, పలు రాజకీయ పార్టీలలో పనిచేస్తున్న వారు కాంగ్రెస్‌పార్టీలో చేరడం హర్షదాయకమన్నారు. జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్ సురంజన్ ప్రజాసేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సుభసుషికం అన్నారు. పలువురు మీడియా రంగంలో పనిచేస్తున్న అనుభవం ఉన్న పాత్రికేయులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అచితూచి అడుగులు వేస్తుందని, అధికార పార్టీ అధిష్టానం ఆధేశాలకు కట్టుబడి వారు సూచించిన నియమనిబంధనలకు లోబడి హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో 30, 30.. 60 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచనలు పరిగణలోకి తీసుకుని ప్రతివార్డులో అక్కడి వార్డు ప్రజల మనోభావాలను తెలుసుకుని ప్రజలు సూచించిన, నాయకులు సూచించిన గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం జరుగుతుందని ఒడితల ప్రణవ్ తేల్చిచెప్పారు. గత 20 సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తున్న వారిని, పార్టీలోని సీనియర్‌లకు గుర్తింపు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సూచనల మేరకు అభ్యర్థుల ఎంపికలో ఉత్సాహవంతులైన యువతి, యువకులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ అన్నారు. కష్టపడ్డ ప్రతినేతకు, కాంగ్రెస్ కార్యకర్తకు భిపాంలు లభించకపోవచ్చునని, అలాంటి వారికి పార్టీలో మరో సమూచిత స్థానం కల్పిస్తామని ఒడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ప్రణవ్ తేల్చిచెప్పారు. హుజురాబాద్, జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నారని అడుగడుగున ప్రజల ఆశీస్సులు అందుతున్నాయని ఇక తమ పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లరేపై నడకేనని ఒడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రిజర్వేషన్లు ప్రకటించిన నాటి నుండి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికల, కూడికల కార్యక్రమం మరింత ఊపందుకున్నది.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే..

### కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.. ఒడితల ప్రణవ్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ ప్రభుత్వ సంక్షేమపథకం ప్రారంభించిన ఆ పథకం మహిళల చుట్టే తిరుగుతుందని, రేపు చేపట్టబోయే సంక్షేమ పథకాలు సైతం మహిళా సాధికారతకే దోహదపడుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నాడని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంబరాల సదస్సుకు ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశం నిర్వహించగా, అశేశంగా తరలివచ్చిన మెప్మా ఆర్పీలు సంఘ సభ్యులను ఉద్దేశించి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ఇందిరా మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలేని రుణాల చెక్కులను 73లక్షల 93వేల 823 రూపాయల విలువ గల చెక్కులను ప్రణవ్ చేతుల మీదుగా 553 మహిళ సంఘాల బిపిఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రణవ్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, దానిలో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోపే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదలకు సొంతింటి కలలను నేరవేస్తున్నామని అది కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలనకు ఉన్న చిత్తశుద్ది అని ఆయన అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం ప్రజలు నిరీక్షించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ప్రతిపేద వాడి కుటుంబంలో కడుపునిండ భోజనం చేయడానికి సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన గుర్తు చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని, ప్రజాప్రభుత్వమని ఒడితల ప్రణవ్ అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువస్తామని ఆయన అన్నారు. హుజురాబాద్‌లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఎన్నికల అనంతరం పేదలకు పంచుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి మల్లీశ్వరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల తిరుపతి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల పుష్పలత, కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో.. ఇందిరా మహిళ సదస్సు..**

జమ్మికుంట పట్టణంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అధ్యక్షతన మెప్మా డిఎంసి శ్రీవాణి హాజరుకాగా, పట్టణానికి చెందిన సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. వారిని ఉద్దేశించి కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి తన తోటి వారందరిని ఆర్థికంగా ఎదిగేందుకు కోటిమందిని కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామని కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 387 మహిళ సంఘాలకు ఒక కోటి 48లక్షల వడ్డీలేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమీషనర్ మహ్మద్ అయాజ్, డిఎంసి శ్రీవాణిల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలన్ని సభ్యులందరూ సమిష్టిగా ఉండి, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు క్లీన్ ఆండ్ గ్రీన్ సిటీ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేదం, హరితహారం కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని కమీషనర్ పిలుపునిచ్చారు. మహిళందరూ కేవలం బ్యాంకు రుణాలు ప్రభుత్వం అందించే కార్యక్రమాలలో మాత్రమే కాకుండా పట్టణంలో చేపడుతున్న భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల సహాకారం లేనిదే ఏ కార్యక్రమం సక్సెస్ కాదని, మనకు ఉన్న 691 సంఘాలకు సుమారు 7297 మంది సభ్యులు ఉన్నారంటే పట్టణంలో ఉన్న గృహాల సంఖ్యలో దాదాపు 80శాతం సభ్యులు మన మున్సిపాలిటీలోని సంఘాలలో సభ్యత్వం కల్గి ఉన్నారని ఆయన అన్నారు. జమ్మికుంట అంటే గర్వపడే విధంగా చెప్పుకునే విధంగా మనమంత శ్రమించాలని కమీషనర్ మహ్మద్ అయాజ్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి, స్వర్ణరేఖ, లావణ్య, సిఎల్‌ఆర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు ఆర్పీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



# రాజకీయాలను దూరంగా ఉంచుతూ పని చేయాలి

### గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రోజుల పాటు నూతన సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం పెద్ద కాల్వలలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలన్నారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్ లు అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక



సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు , చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే వ్యక్తి కాదు కుటుంబానికి డా నష్టం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనం నడిపితే ఒక వ్యక్తి కాదు అతని మీద ఆధార పడి ఉన్న కుటుంబానికి డా నష్టం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా 5వ రోజు బ్లాక్ స్పాట్ల సందర్శన, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి సెంటర్ వద్ద ఉన్న బ్లాక్ స్పాట్లను సిపి పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్‌తో కలిసి సోమవారం సందర్శించారు. అనంతరం ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తితో పాటు ఒక కుటుంబం మొత్తం జీవితం ఎలా ప్రభావితమవుతుందో ప్రజలకు, వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై డా సవివరంగా తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష లేదా సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించే అవకాశం ఉందని



స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి రాంగ్ రూట్‌లో వాహనం నడపడం, సిగ్నల్ జంపింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటిపై తీసుకునే చట్టపరమైన చర్యల గురించి తెలియజేశారు. మత్తులో అతివేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ముప్పు అని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, అవసరమైతే జైలు శిక్ష డా విధించబడుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం జరిగితే, అది హత్యకు సమానమైన నేరం గా నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం



నడిపిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి అయితే, శిక్ష పడిన పక్షంలో సస్పెన్షన్ చర్యలు తప్పవని తెలిపారు. సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ డిసిప్లిన్ పాటించడం ఎంత ముఖ్యమో డా వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన, కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావం గురించి ప్రజలకు, వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను వెలికి తీసి సమాజానికి చేరవేయడంలో వార్త ఎల్లప్పుడూ ముందుంటుంది

## వార్త 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిజానిజాలను వెలికి తీసి సమాజానికి చేరవేయడంలో వార్త జాతీయ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. వార్త జాతీయ దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందన్నారు. సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు.



పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడ కుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో విశ్వస నీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో వార్త జాతీయ దినపత్రిక ఒకటి అని తెలిపారు. వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమయ్యే ప్రతి వార్తా కథనం కనుల ముందు జరిగినట్లు చూపి స్తుం దన్నారు. తాను కూడా ప్రతి రోజూ వార్త జాతీయ దినపత్రికను చదువుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ ఆకుల వెంకటేష్, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు, వార్త పెద్దపల్లి స్టాఫర్ ఆరెల్లి మల్లేష్, వార్త విలేకరులు అనుమల అనంత రెడ్డి, చెరుకు శంకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గోదావరిఖని ఎస్ఐ అనూష స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ క్యాంపెనింగ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని గోదావరిఖని జీఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాంగ్ పార్కింగ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని పూర్తిగా నివారించేందుకు వాహనదారులు నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం నేరమని హెచ్చరించారు. అదేవిధంగా వాహన ధ్రువ పత్రాలు హుడ్రైవింగ్ లైసెన్స్

, ఆర్సీ, ఇన్సూరెన్స్

ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు. రాంగ్ పార్కింగ్ చేస్తే ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతుందని, ఆటో డ్రైవర్స్

, ఇతర వాహనదారులు వెనకనుంచి వచ్చే వాహనాలను చూసుకోకుండా సడన్‌గా యూ టర్న్ చేయడం, వాహనాలు బ్రేక్ వేయడం వలన ఇతర వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్

పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలీస్ శాఖతో సహకరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గి, సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని తెలిపారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ ఫిలిం సిటీ సందర్శించిన అప్పన్నపేట విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అప్పన్నపేట పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పిఎం శ్రీ ఎక్స్పోజర్ సందర్శనలో భాగంగా సోమవారం రామోజీ ఫిలిం సిటీని సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీలోని అనేక రకాల కళా నైపుణ్యాలను, సినీ సందర్శనలను, సినిమా షూటింగ్ ఎలా ఉంటుందో పిల్లలకు చూపించారని, ఏప సెన్సార్, లెన్స్ సహాయంతో సినిమా చిత్రీకరణ జరుగుతుందో పిల్లలకు చాలా చక్కగా వివరించారని తెలిపారు. ఈ విజ్ఞాన యాత్రలో ఉపాధ్యాయినీ ఉపా ధ్యాయులు వంగ అశోక్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, భాస్కర్, సురేం దర్, మంజుల, శ్రీదేవి, వాసంతి జ్యోతి, సిఆర్పి తిరుపతి, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలలో అత్యున్నతులుగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని అన్నారు స్వయం సహాయక సంఘాలు రుణాలను పొంది ఆర్థిక



స్వావలంబన పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్డీవో మహేశ్వర్ రెడ్డి మండల తాసిల్దార్ నవీన్ కుమార్ మున్సిపల్ చైర్మన్ కీర్తి నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కొట్టే అశోక్ పేరుమండ్ల గంగయ్య గౌడ్ ముద్దం తిరుపతి గౌడ్ పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



# జింక్ కొనుగోలు చేస్తేనే యూరియా

## ఆందోళనలో అన్నదాతలు

చొప్పదండి ప్రభాతవార్త,



అహర్నిశలు కష్టపడే అన్నదాతలకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటామని పేర్కొన్నప్పటికీ ఎరువుల పంపిణీలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ సింగిల్ విండ పరిధిలో నిర్వహిస్తున్న రేవెల్లి గోదాంలో అన్నదాతలకు సిబ్బంది జింకు కొనుగోలు చేస్తేనే యూరియాను ఇస్తామని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు సరిపడా యూరియా ఉన్నప్పటికీ జింకును అంటగడుతున్నారని తాము జింకును ఎన్నిసార్లు వాడుకుంటామని రైతులు పేర్కొంటున్నారు జింకుతో సంబంధం లేకుండా యూరియాను సరిపడా రైతులకు అందించాలని వారు కోరుతున్నారు సింగిల్ గుండా సిబ్బంది తీరుపై రైతులు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై సింగిల్ విండో ముఖ్య కార్యనిర్వహణ అధికారిని వివరణ కోరగా అలాంటిదేమీ లేదని పేర్కొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన పోచమ్మ వాడ విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గ సభ్యులు . నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు.

# జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన వెల్దుర్తి గ్రామ ప్రజాప్రతినిధులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామ సర్పంచ్ పల్లె లక్ష్మీ శ్రీ రవి ,ఉప సర్పంచ్ శేఖర్ వార్డు మెంబర్ లు మహేష్ గౌడ్ రాజ్ కుమార్ లు సోమవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# క్రికెట్ క్రీడాకారుల బహుమతుల ప్రదానోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ క్రీడాకారుల బహుమతుల ప్రదానోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ గ్రామంలో క్రీడా మైదానం లేకపోయినా, గ్రామస్తులే స్వయంగా చందాలు వేసుకొని ఎంతో కష్టపడి క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ప్రశంసించారు. సామూహిక ప్రయత్నాలు గ్రామ ఐక్యతకు, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని, కులం–మతం అనే తేడాలు పక్కనబెట్టి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి, క్రీడాస్ఫూర్తిని నిలబెట్టుకోవాలని కోరారు. యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవరుచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం అయిలాపూర్ గ్రామానికి చెందిన సురుకంటి రవీందర్ రెడ్డి అనే యువకుడు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధి కోసం ముందుకు రావడం అభినందనీయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిమిషకవి నవీన్ దివ్య, గోనె సురేందర్ మేఘనలు శిశుమందిర్ లో రెండు అదనపు తరగతి గదుల కోసం సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరు నిమిషకవి నవీన్ దివ్య, గోనె సురేందర్ మేఘనలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం నిమిషకవి నవీన్ దివ్య, గోనె సురేందర్ మేఘనలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జ్ కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బండారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్, స్థానిక నాయకులు రమేష్, రాములు, గోపి, రాజు, సురేష్, సుదర్శన్, తుకారం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం లభ్యం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలం రేవెల్లి గ్రామ శివారు ప్రాంతంలో నీ ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైందని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. వయసు సుమారు 40 45 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, తెలుపు శరీర రంగు, ఒంటిపై మెరూన్ రంగు టీ షర్ట్ , నలుపు రంగు ప్యాంట్ , కుడిచేది భాగంలో సిహెచ్. స్వాతి అని పచ్చబొట్టు అని తెలిపారు. జేబులో లభించిన చీటీ లో చెన్న సురేష్ బాల్కొండ వాసి గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.

# కన్న తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు పై ఫిర్యాదు

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన ఎదులాపురం దామోదర్( 62 ) అనేవృద్ధుని కొడుకు సంతోష్ ఇంట్లోంచి నెల రోజుల కింద గెంటి వేయగా అప్పటినుండి బయటనే ఉంటూ, పడుకుంటూ ఎవరైనా అన్నం పెడితే తింటూ, లేని నాడు పస్తులుంటూ దయనీయంగా జీవిస్తున్నాడు. కాగా వృద్ధుడు దామోదర్ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా తన గోడు వినిపించారు. దీంతో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధుడి కుమారుడు కు ఫోన్ చేసినా కూడా స్పందించక పోవడం తో ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయించారు, అన్ని వివరాలు తెలుసుకొని వయో వృద్ధుల పోషణ చట్టం కింద కేసు నమోదు చేయగా, కొడుకు పై చర్యలకు జిల్లా ఎస్పీ కూడా కలిసి పరిస్థితి వివరించారు, మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఎస్పీ ఫోన్ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు, వీరి వెంట కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ప్రకాష్ రావు, బ్రహ్మయ్య, సంజీవ రావు తదితరులున్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలోని ఓ తోట వద్ద పేకాట శిబిరంపై సోమవారం సాయంత్రం జగిత్యాల సిసిఎస్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, పోలీసులు జరిపిన దాడులలో మల్యాల, తాటిపల్లి గ్రామాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు పట్టుబడగా, వారి వద్ద రూ,8150 లను స్వాధీనం చేసుకొని మల్యాల పోలీస్ స్టేషన్ కి తరలించారు, ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు

వేములవాడ వార్త

## మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా గండి నారాయణ

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మేజర్ గ్రామపంచాయితీ అయిన రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భూక్య జవహర్ లాల్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ కిషన్, కోశాధికారిగా గుగులోత్ మంజుల రాజు నాయక్, గుగులోత్ సింధూజా గంగాధర్, గుగులోత్ మంజుల రాజు నాయక్ (మాజీ ఎంపిటీసి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రుద్రంగి మండలంలో పది గ్రామాల సర్పంచ్ లకు ఆరు గ్రామాల కాంగ్రెస్ సర్పంచ్ లు మండల ఫోరం ఏర్పాటు చేసారు. అనంతరం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గండి నారాయణ మాట్లాడుతూ.. సర్పంచ్ లకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం అలాగే ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి



సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం మీ సహకారంతో పై అధికారులతో మాట్లాడి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, నాయకులు గడ్డం శ్రీనివాస్, అంబాటి శ్రీనివాస్, ధర్నా మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కదిలిన యంత్రాంగం.

హర్షం వ్యక్తం చేసిన రైతులు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామంలో లోవోల్టేజీ సమస్య పరిష్కారం కోసం ఆదివారం రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు " కరెంటు కష్టాలు" వార్త దినపత్రికలో ప్రచురితం కాగా సెస్ అధికారులు స్పందించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్!!ఫార్మర్‌ను ప్రారంభించి విద్యుత్ మోటార్లకు కనెక్షన్ ఇచ్చారు. దీంతో ఏడాది నుండి ఇబ్బంది పడుతున్న సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన వార్త కు నాయకులు కచ్చా కాయల బాలరాజు, ఎర్రవెల్లి నాగరాజు,రైతులు చిలువేరు బాలమల్లు, చీకోటి పరశయ్య, నీరటి దాసు, నీరటి రమేష్, ఉప్పుల ఆంజనేయులు, బాధ వేణి కనకరాజు, బుర్ర రమేష్, అల్వాల రాజు, మాసం దిలీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారి భద్రత పై అవగాహన. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కోనరావుపేట ప్రభాతవార్త:



రోడ్డు భద్రత చట్టాలపై విద్యార్థులకు సోమవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థులకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి అవగాహన వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షి తంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుంది అనిఅతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పోలీస్ సిబ్బంది అధ్యాపకులుతదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయం పరిసరాలలో భిక్షాటన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ భిక్షాటన చేస్తున్న వారిలో విద్యాధికులు,మానసిక రోగులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

ఎక్కడ దిక్కులేని వారికి రాజన్న దిక్కు అన్న సామెతను అక్షరాలా నిజం చేస్తూ దాదాపు 100 మంది దేవాలయ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి వారికి జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి కౌన్సిలింగ్ చేశారు. భిక్షాటన చేస్తున్న వారిలో రకరకాల సమస్యలతో సతమత మయ్యేవారు రాజన్న సన్నిధిలో ఏళ్లపాటు ఇక్కడే ఉంటున్నారు. విద్యావంతులు సైతం ఈ కోవలో ఉన్నారంటే నాగరికతకు ఎంత దూరంలో ఉన్నారని ఉదాహరణలతో చెప్పొచ్చు. కరీంనగర్ కు చెందిన శిరీష బీకాం కంప్యూటర్స్ చేసి రాజన్న ఆలయం పరిసరాల్లో భిక్షాటన చేస్తుంది. అలాగే ఆమె భర్త అడ్వకేట్ సైతం మానసిక సమస్యలతో రాజన్న సన్నిధిలో ఉంటున్నారు. ఇంట్లో సమస్యలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఎక్కడ ఉంచాలో తెలియక వేములవాడలో వదిలిపెట్టి వెళ్ళినవారు కోకొల్లలు. గత వారం రోజులుగా వీరందరినీ గుర్తించి ఈరోజు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలిసి భిక్షాటన చేస్తున్న వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ ఇచ్చామని, వేములవాడలో ఉంటున్న వారందరినీ వారి స్వగ్రామాలకు తీసుకువెళ్లాలని సూచించారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పిస్తామన్నారు. భిక్షాటన చేస్తున్న చిన్నపిల్లలను ప్రభుత్వ వసతి గృహాలకు తరలిస్తామని, అలాగే ట్రాన్స్ జెండర్స్ దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం వారికి అనేక రకాల ఆర్థిక సహాయం అందిస్తుందని, గౌరవప్రదంగా బ్రతకాలని సూచించారు.

## రహదారి భద్రత పై వ్యాస రచన పోటీలు నిర్వహణ

వేములవాడ రూరల్ ప్రభాత వా

అనే థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.షెడ్యూల్ లో భాగంగా రోడ్డు భద్రత కు సంబందించిన విషయాల పై నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు వ్యాస రచన మరియు డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షి తంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుంది అనిఅతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో నూకలమర్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థుల, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కుకు కు దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో హెడ్ కుక్ పోస్ట్ కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మురళి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల వాసులై స్థానికంగా ఉండేవారు, వంట చేయడంలో అనుభవజ్ఞులైన మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం మండల వనరుల కేంద్రంలో సంప్రదించగలరని ఎంఈఓ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



చందుర్తి ప్రభాతవార్త

ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు, మండలంలో ఆశిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణాలను సర్పంచ్ బొజ్జ మల్లేశంతో కలిసి సోమవారం పరిశీలించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మధు లబ్ధిదారులు ఉన్నారు.

## బ్యాంకు సైబర్ క్రైమ్ సేవలపై అవగాహన



రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకింగ్ కేవైసీ అప్డేట్ ,నామిని ,ఈనా ఆపరేటివ్ అకౌంట్స్, డెఫ్ అకౌంట్స్, పి ఎం ఎస్ బి వై ,పిఎం జె జె బి వై, ఏపీ వై పథకాలను వివరించారు. వారు మాట్లాడుతూ ఎవరైనా అనుచిత వ్యక్తులు ఫోన్ చేసి ఖాతా వివరాలు ఓటీపీలు అడిగితే చెప్పవద్దన్నారు ఏదైనా సైబర్ క్రైమ్ ద్వారా మోసపోతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు.ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ అభిషేక్ ,వంశీకృష్ణ రుద్రంగి యూనియన్ బ్యాంకు బీసీ కిషోర్ పాల్గొన్నారు..

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ కటుకం మల్లేశం భూమి పూజ చేశారు, అంగన్వాడి భవన నిర్మాణానికి ప్రభుత్వం 12 లక్షలు నిధులు మంజూరు కాగా పనులకు గ్రామ సర్పంచి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లపు ఇసాక్ వార్డు సభ్యులు తిరుపతి, లింగంపల్లి బాబు, హన్మంతు,కుమ్మరి దయాకర్, న్యాత సుమన్, గడ్డం నాగరాణి, లక్ష్మి, లావణ్య, ప్రజల అంగన్వాడీ ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక గ్రామస్తులు పాల్గొన్నారు



# కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన ప్రభుత్వం

మంథని ప్రభాతవార్త;

కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి బీసీల గొంతును కోసిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఆరోపించారు. సోమవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తున్నందుకు నిరసనగా శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సర్పంచుల ఎన్నికల్లో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంథాను మున్సిపల్



ఎన్నికల్లోనూ పునరా వృతం చేసిందని అన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు 31 శాతం రిజర్వేషన్లు కల్పిం చడం దుర్మార్గమన్నారు. 11 శాతం ఉన్న ఓసీలకు 61 శాతం రిజర్వేష న్లు కల్పించడం అగ్రవర్ణాల కుట్ర అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ జోక్యం చేసు కొని రిజర్వేషన్లు సరిదిద్దాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రాన్ని అగ్ని గుండం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి తోట రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండోజు ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి తగరం శంకర్ లాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్,కాకర్ల పల్లి సర్పంచ్ కొమురయ్య, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు పుట్ట ముఖేష్,ఓదెలు, పుప్పాల తిరుపతి, పిల్లి సత్యం, బోనాల నరేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త

## సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ



మంథని ప్రభాతవార్త;

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయములో మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి కసబోయిన సురేష్ 54 స్వయం సహాయక సంఘాల వారికి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని 54 సహాయక సంఘాలకు రూ. 6,05,942 లు పంపిణి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం సభ్యుల తో పాటు రేషన్ కార్డు లో 18 సంవత్సరములు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణి చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాలలో ఉండి తీసుకున్న రుణాలకు సకాలములో చెల్లించి ఆర్థిక పురోగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ .మనోహర్, మెప్మా సి ఓ బి.లావణ్య, మెప్మా అర్పిస్, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అడవీ శ్రీరాంపూర్ నుంచి మేడారంకు బస్సు సౌకర్యం కల్పించాలి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామం నుంచి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్టీసీ మంథని డిపో మేనేజర్‌కు ఉప సర్పంచ్ వినతి పత్రాన్ని అందజేశారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు అడవీ శ్రీరాంపూర్ గ్రామం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వెళ్తారని, ముఖ్యంగా వద్ధులు, మహిళలు, పిల్లలు ప్రయాణించడానికి ఈ బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, జాతర కోసం ప్రత్యేక బస్సులు, లేక అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా డీజే రాజేందర్ టీం



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో మూడు గ్రామ పంచాయతీల స్థాయిలో దుమ్మని వెంకటమ్మ లింగయ్య జ్ఞాపకార్థం దుమ్మని రాజు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా డీజే రాజేందర్ టీం నిలిచింది.హోరాహోరీగా ఈ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో మంచి ప్రతిబ కనబరిచిన డీజే రాజేందర్ టీం విన్నర్‌గా, సందరెల్లి టీం రన్నర్‌గా నిలిచాయి. గ్రామ సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్యల చేతుల మీదుగా సోమవారం విన్నర్ టీంకు బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీ ముగింపు కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పర్శ ఓదెలు, మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, మాట్ల రవి, జంబోజు రాఘవచారి, ఏట సంపత్, రాజు, రాములు, సంతు, అజయ్, విశ్వరామ్ తదితరులున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నివారించాలి



మంథని ప్రభాతవార్త;

రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకుని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలనీ పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి అన్నారు. సోమవారం మంథని మండలంలోని పలు బ్లాక్ స్పాట్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు, వాహనదారులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జ ఆదేశాల మేరకు ఆయన గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ తో కలిసి మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను సందర్శించి, ప్రజలు వాహనదారులతో మాట్లాడి ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి గమ్యాన్ని చేరుకునేలా ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, ఎస్సైలు రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క భక్తులకు మున్సిపల్ ఎన్నికల బోనాంజ

## ఆశావాహుల ఖాతాలోకి మొక్కులు

## జాతర ఖర్చులు భరించే వారికి ఓట్లు

మంథని ప్రభాతవార్త;

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర సమయంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఓటరు దేవుళ్ళ మొక్కులు చెల్లించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రాంతంలో సమ్మక్క సారక్క జాతర ఒక వెళ్లేటానికి ముందు ఇంటి వద్ద ఏట పిల్లలతో మొక్కులు చెల్లించు కోవడంతో పాటు దేవుళ్లను చేసుకోవడం తప్పనిసరి. ఇలాంటి సమయంలో మున్సిపల్ ఎన్నికలు రావడంతో ఆశావహులు తమ వార్డు పరిధిలోని సమ్మక్క సారక్క దేవుళ్ళ మొక్కులు ఉన్న వారికి మేమున్నామంటూ ముందుకు వస్తూ వారికి అవసరమయ్యే ఖర్చులతో పాటు మేక పిల్లలను ఇస్తూ ఎన్నికల్లో తమకే ఓట్లు వేయాలని మాట తీసుకుంటున్నారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో సైతం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర రావడంతో మంథని ప్రాంతంలోని మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్ అభ్యర్థులు ఆయా వార్డు పరిధిలోని వారికి మేడారం మొక్కులను ఒడ్డెక్కించారు.

కాగా మళ్లీ మున్సిపల్ ఎన్నికల సమయంలోనే సమ్మక్క సారల జాతర రావడంతో ఆశావహులకు సమ్మక్క మొక్కులను తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. సందెట్లో సడే మియా అన్నట్టుగా సమ్మక్క జాతర సమయంలో మున్సిపల్ ఎన్నికలు రావడం తో ప్రజలు తమ మొక్కులను పోటీ చేసే ఆశావహుల ద్వారా తీర్చుకుంటున్నారు. తమకు సమ్మక్క మొక్కులను ఒడ్డెక్కించుకునే విధంగా సహకరించిన వారికి ఓట్లు వేస్తామని కొంతమంది బాటంగా చెప్పడం విశేషం. ఎన్నికల సమయంలో ఎలాగు ఓటర్లకు డబ్బులు పంచాల్సిన పరిస్థితి ఉంటుందని ముందే వారికి అవసరాల నిమిత్తం సమ్మక్క సారక్క మొక్కులను తీర్చే విధంగా సహాయ పడితే తప్పకుండా తనకే ఓట్లు వేస్తారని ఆశావహులు గంపడశతో ఉన్నారు.

## కన్నాల సర్పంచ్ గట్టయ్య యాదవ్‌కు సన్మానం



మంథని రూరల్ ప్రభాతవార్త;

మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా ఇటీవల గెలుపొందిన గుడిసె గట్టయ్య యాదవ్ ను యాదవ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్ సోమవారం ఘనంగా సన్మానం చేశారు. కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసి నఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ కాంటెస్టెడ్ మెంబర్ పొన్నం రవీందర్ యాదవ్ పాల్గొని గుడిసె గట్టయ్య యాదవ్‌ను అభినందించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో గుడిసె గట్టయ్య యాదవ్ అంకితభావంతో పనిచేస్తారని, సర్పంచ్‌గా కన్నాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. సిద్ధి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, యాదవ సమాజం నుంచి ప్రజాప్రతినిధులు ఎదగడం గర్వకారణమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో వేలినం చేయాలని పోస్ట్ కార్డుల ఉద్యమం

మంథని ప్రభాతవార్త;

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్టిసి ఉద్యోగులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. సోమవారం మంథని డిపోలో చేపట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమ కార్యక్రమం కేకే రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం లో నిర్లక్ష్యం వహిస్తున్నందున తెలంగాణ గవర్నర్ చొరవ చూపాలని అన్నారు. అపాయింట్మెంట్ డే ప్రకటించకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి నందున కాంగ్రెస్ ప్రభుత్వము ఆర్టీసీ వారికి మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 250 మంది ఉద్యోగులు పోస్ట్ కార్డుల ద్వారా గవర్నర్ కు వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ ముఖిమ్, మెకానిక్ కృష్ణ మెకానిక్ విజయ్ , ఈ కె ఏం రావు ,వైకుంఠం సదయ్య ,రమేష్, శ్రీనివాస్ ,రవి మెకానిక్ గంధం శ్రీనివాస్ తో పాటు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేయాలి

**బుగ్గారం ప్రభాతవార్త:**

విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా ఇన్స్పెక్షన్ టీం నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న సూచించారు. మండలంలోని గోపులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం సోమవారం పరిశీలించారు. ప్యానల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డుల నిర్వహణ, విద్యార్థుల మార్కుల వివరాలు ఆన్లైన్లో నమోదు తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదులలో బోధన విధానాన్ని విషయ నిపుణులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడ్ లైన్ టెస్ట్ నుండి ఎండ్ లైన్ టెస్ట్ వరకు విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి పాఠశాల వేళల్లో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా స్లిప్ టెస్టులు నిర్వహించి ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను బట్టి గ్రూపులుగా విభజించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సి గ్రేడ్ పిల్లల సామర్థ్యాల మెరుగు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ఆధారంగా మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, బృందం సభ్యులు శ్రీనివాసరావు, రవీందర్, శ్రీధర్, ధర్మేందర్, లక్షీ ్మ రామ్ నాయక్ , ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, సి ఆర్ పి పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై మామిడి కవర్లుమామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

జిల్లాలో మామిడి సాగు చేస్తున్న రైతులకు శుభవార్త జిల్లా వ్యాప్తంగా 36 వేల ఎకరాలలో మామిడి సాగు అవుతుండగా మామిడి రైతులకు 50 శాతం సబ్సిడీపై అందించే మామిడికాయల కవర్లను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారులు కోరారు. భారతదేశంతో పాటు విదేశాలలో మామిడి పండ్లకు మంచి డిమాండ్ ఉండగా మన జిల్లా నుంచి చాలా తక్కువ పరిమాణంలో మామిడి ఎగుమతి జరుగుతున్నాయని మామిడికాయ నాణ్యత విదేశీ ప్రమాణాలకు తగ్గట్టు లేకపోవడం వలన ఎగుమతి కావడంలేదని మామిడికాయను నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు మామిడి కవర్లను తొడగడం ద్వారా కాయ యొక్క నాణ్యత సైజు పెరగడంతో పాటు కాయ నాణ్యత కలిగి ఉండడం ద్వారా మార్కెట్లో సాధారణ ధర కంటే అధిక ధర లభించే అవకాశం ఉందని మామిడి కవర్ పైభాగాన జీ వన్ వైర్ కాయపై బాగాన ఉన్న కొమ్మ కాడికి కట్టడం ద్వారా అకాల వర్షాలు గాలులు వీచిన కాయరాలకుండా కాపాడుతుందని కాబట్టి



రైతులు 50 శాతం సబ్సిడీపై అందించే మామిడి కవర్లను అమర్చాలని సూచించారు. మామిడి కవర్ల అమర్చడం వల్ల కాయ నాణ్యత ప్రమాణాలు విదేశాలకు ఎగుమతి చేసే విధంగా నాణ్యత వస్తుందన్నారు. ఎకరానికి 8000 కవర్స్ అమర్చుకోవాల్సి ఉంటుందని ఒక్కో కవర్ విలువ ఒక రూపాయి 25 పైసలు చొప్పున పదివేల రూపాయల సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు వివరాల కోసం ఉద్యానవనాధికారి అర్చన 8977714042, వంశీకృష్ణ 8309145109 లను సంప్రదించాలన్నారు.

## నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

వేములవాడలోని జవహర్ లాల్ నెహ్రూ బీఎడ్ కాలేజీలో నిర్వహించిన శిక్షణ తరగతులకు తంగళ్లపల్లి మండల వివిధ గ్రామాల సర్పంచ్ లు హాజరయ్యారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్ లనుఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం టీజీఎంఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ.భారతి, బాలికల, బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ, లక్షీ ్మనారాయణ పాల్గొన్నారు



## చిరు వ్యాపారులకు అనుకూలంగా వార సంత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్ల గ్రామములో చిరు వ్యాపారులకు అనుకూలంగా,ప్రజల సౌఖర్యార్థం వార సంత మార్పు జరిగిందని గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ తెలిపారు. ప్రతి సోమవారం జరిగే సంత బస్ స్టాండ్ ఆవరణలో గతములో ఏర్పాటు చేయగా, రద్దీ వల్ల వాహనాలకు, ప్రజలకు గల ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విశాలమైన రహదారికి ఇరు వైపుల కూరగాయల వ్యాపారులు అమ్ముకోవడానికి తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ !!

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**

ఒక ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. ఆటోలో దొరికిన డబ్బులను సోమవారము పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వివరాల్లోకి వెళితే మాఘమావాస్య పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం జరిగిన అంజన్న జాతర మహోత్సవంలో ఒక మహిళ తన పర్స్ మరియు ఇంటి తాళం చెవులు ఆటో డ్రైవర్ అశోక్ కు దొరికినవి. దొరికిన వెంటనే వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పర్స్ లో దాదాపు 5వేలపైన డబ్బులు తాళం చెవులు ఉండడంతో మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇబాదుల్లా ఖాన్ తో కలిసి స్థానిక ఏఎస్ఐ శ్రీనివాస్ కు అప్పగించారు. పర్సు పోగొట్టుకున్నవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించవలసిందిగా ఏఎస్ఐ ఈ సందర్భంగా కోరారు. నిజాయితీగా దొరికిన పర్సు ఆటో డ్రైవర్ ప్రకాష్ అప్పగించడంపై ఏఎస్ఐ శ్రీనివాస్ ఆటో డ్రైవర్ ను అభినందించారు.

# ధర్మపురి వార్త

## మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ.

**ధర్మపురి,ప్రభాతవార్త.**




తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్స్ పోస్టర్ ను మైనార్టీ సంక్షేమ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.లక్షీ ్మ మాట్లాడుతూ మైనార్టీ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంక్షేమ నాయకులు అలీముద్దీన్, కుతుబుద్దీన్, బాబా, జుబేర్, హఫీజ్ మిరజ్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా.

**ధర్మపురి,ప్రభాతవార్త.**

ధర్మపురి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి జాబ్ మేళాలో వివిధ గ్రామాల నుంచి 68 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 25 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ నక్క సుదర్శన్ తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని డిప్యూటేషన్ రద్దు చేయాలని వినతి

**గొల్లపల్లి, ప్రభాతవార్త**

: మండల కేంద్రంలో ఎంపిపిఎస్ లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు ను మండలం లోని ఇతర పాఠశాలకు డిప్యూటేషన్ పై బదిలీ చేయగా బదిలీ నిలిపివేయాలని కోరుతూ విద్యార్థుల తల్లితండ్రులు సోమవారం ఎం ఇ వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీపీస్ పాఠశాలలో ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యా సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పై బదిలీ చేయటంతో విద్యార్థుల చదువు క్రమశిక్షణ పై తీవ్ర ప్రభవం చూపుతుందని విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఉపాధ్యాయుని బదిలీ నిలిపి వేసి గొల్లపెల్లి లోనే కొనసాగేలా చూడాలని విద్యార్థుల తల్లితండ్రులు విన్నవించారు.

## నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం.

**.ఇల్లంతకుంట,ప్రభాతవార్త.**

ఎన్నికైన గ్రామ సర్పంచులకు వేములవాడలోని జవహర్ లాల్ నెహ్రూ బీఎడ్ కాలేజీలో సోమవారం శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. మండలములో35 గ్రామ పంచాయతీలుండగా, మొదటి రోజు అన్ని గ్రామాల సర్పంచ్ లు హాజరయ్యారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు. 5 రోజుల శిక్షణలోమొదటి రోజు అన్ని గ్రామాల సర్పంచులు వారి వారి అనుభవాలను పంచుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 40**

*3జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మహా మండపం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

*వేములవాడ, ప్రభాతవార్త:*

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహా మండపం రాఫ్టింగ్



ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో చర్చించారు. నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులపై సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా విప్‌ను అడిగి తెలుసుకున్నారు.

# ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

ప్రత్యేక అధికారులు జిల్లాలోని ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తు న్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు. ఖి ప్రజావాణిఖి కి 250 దరఖాస్తులు: ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ ్మ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు...





## నూతన టెక్నాలజీని అనుసరిస్తూ రాజన్న ఆలయ అభివృద్ధి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

*వేములవాడ, ప్రభాతవార్త:*

సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన టెక్నాలజీని అనుసరిస్తూ రాజన్న ఆలయ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడలోని 28 వార్డుల్లో 4కోట్ల 20లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, సిసి కల్వర్టుల నిర్మాణానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రాజన్న ఆలయంలో రాఫ్టింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు. సమ్మక్క సారలమ్మ సన్నిధిలో రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను



సిఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఆలయ అభివృద్ధి సిఎం ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో వందల కోట్లతో రాజన్న ఆలయం, మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని తెలిపారు. గత పది సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమయ్యాయని అన్నారు. కానీ ప్రస్తుతం వేస్తున్న శిలాఫలకాలు టెండర్లు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. కొంత మంది వేములవాడలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడటం మానుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

*వేములవాడ, ప్రభాతవార్త:*

సిఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడలోని 392 ఎస్‌హెచ్‌జిలకు దాదాపు రూ.1,46,19,636 రూపాయల చెక్కులను వేములవాడలోని ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఇప్పటి వరకు 3విడతల్లో ఎస్‌హెచ్‌జిలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఉన్నతితో దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వాములను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఆర్డీఓ రాధాభాయ్, మెప్మా ఎఓ మీర్జా ఫసహత్ అలీబేగ్, శేషాద్రి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు తదితరులున్నారు.





## అల్ఫోర్స్ విద్యార్థినిలకు కోర్టులపై అవగాహన కార్యక్రమం

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ వావిలపల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ ఈ-టెక్నో పాఠశాల 8వ తరగతి విద్యార్థినులు న్యాయవ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు భాగంగా జిల్లా సెషన్స్ కోర్టును ఫీల్డ్ ట్రిప్‌గా సోమవారం సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి వెంకట సత్య రాజు కిరణ్ విద్యార్థినులకు కోర్టు విధానాలు, న్యాయ ప్రక్రియలు, కేసుల విచారణ విధానం, న్యాయస్థానాల ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరించారు. విద్యార్థినులు అడిగిన వివిధ ప్రశ్నలకు న్యాయమూర్తి సమాధానాలు చెప్పడంతో పాటు, చట్టంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని, న్యాయవ్యవస్థలో పౌరుల పాత్రను స్పష్టంగా వివరించారు.



# మహిళలను మహారాణులుగా మార్చేందుకు సంకల్పించిన ప్రజా ప్రభుత్వం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

మహిళలను మహారాణులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంకల్పించి ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1,03,67,848 వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే విజయ రమణా రావు సోమవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 202324, 202425 సంవత్సరానికి విడుదలైన వడ్డీ లేని ఋణాలు,



అలాగే 490 సంఘాలకు గాను రూ.1,03,67,848 సంఘాల అకౌంట్లోకి విడుదల కావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ప్రభుత్వం ద్వారా ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన మహిళల పేర్ల మీదనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ, రైతు సోదరీమణులకు 500 రూపాయల బోనస్, రైతు రుణ మాఫీ, రేషన్ కార్డులతోపాటు దేశంలో సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అది సిఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని తెలిపారు. గత ప్రభుత్వం హయంలో మహిళా సంఘాల బీమాతోపాటు బతుకమ్మ చీరల పేరిట మహిళలకు నాసిరకం చీరలను ఇచ్చి అవమానించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వారికి సమన్యాయం చేసేవిధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, నియోజకవర్గ మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# పోటీకి సై అంటున్న సింగరేణి కార్మికులు

## ఎన్నికల సంఘం పచ్చజెండా.

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పుర, నగర పాలికలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్న నేపథ్యంలో సింగరేణి కార్మికుల్లో రాజకీయ ఉత్సాహం పెరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్టీసీ, సింగరేణి ఉద్యోగులు పోటీ చేయవచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం గతంలోనే స్పష్టత ఇచ్చినా, సింగరేణి యాజమాన్యం మాత్రం దీనిపై అనుబంధ ఉత్తర్వులు జారీ చేయకుండా మోనం పాటిస్తోంది. ఈసారి పరిస్థితి ఎలా ఉంటుందన్నది కార్మికుల్లో ఆసక్తికర చర్చగా మారింది. గతంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పలువురు సింగరేణి ఉద్యోగులు పోటీ చేసి విజయం సాధించిన ఉదాహరణలు ఉన్నాయి. అయితే ఉద్యోగులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే విధుల నిర్వహణలో ఇబ్బందులు, రాజకీయ ఒత్తిళ్లు పెరుగుతాయన్న ఆందోళనతో యాజమాన్యం మొదటి నుంచీ స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా వస్తోంది.



రాష్ట్రవ్యాప్తంగా పురపాలికలు, నగరపాలికలకు రిజర్వేషన్లు ఖరారుకావడంతో రామగుండం కేంద్రంగా కార్మిక నేతలు రాజకీయ లెక్కలు వేసుకుంటున్నారు. తాము పోటీ చేయగలిగే అనుకూల వార్డులు, డివిజన్లు ఏవో అంచనా వేసుకుంటూ ఆయా పార్టీల నాయకులతో సంప్రదింపులు ముమ్మరం చేస్తున్నారు. రిజర్వేషన్లు వెలువడిన తర్వాత సామాజిక మాధ్యమాల్లో తమ వార్డు, డివిజన్ పేర్లతో గ్రూపులు ఏర్పాటు చేసి పోటీ సంకేతాలు ఇస్తున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మిక కుటుంబాలు అధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో పోటీ చేస్తే తమకు అనుకూలంగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతోంది. విశ్రాంత ఉద్యోగులూ బరిలోకి దిగేందుకు ఆసక్తి చూపుతుండటంతో కార్మికేతరులకు గట్టి పోటీ ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాల్లో రామగుండం, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లుగా, బెల్లంపల్లి, ఇల్లెందు, క్యాతనపల్లి, మందమర్రి, కొత్తగూడెం, సత్తుపల్లి, మణుగూరు, భూపాలపల్లి పురపాలికలుగా ఉన్నాయి. వీటిలో మందమర్రి, మణుగూరు మినహా మిగిలిన ప్రాంతాల్లో ఎన్నికలు జరగనున్నాయి. గతంలో ఉద్యోగులు ఎన్నికల్లో పోటీ చేయరాదంటూ యాజమాన్యం రెండుసార్లు ఉత్తర్వులు జారీ చేసినా, న్యాయపరమైన సమస్యలు ఎదురవడంతో ఆ తరువాత చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. పోటీ చేసి గెలిచిన ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడాన్ని కోర్టులు తప్పుబట్టిన నేపథ్యంలో, ప్రస్తుతం కార్మికులు మరింత ధైర్యంగా రాజకీయ బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందా? అన్నది రామగుండం కార్మిక వర్గంలో ఆసక్తిగా మారింది.

# అబద్ధపు హామీలతో ప్రజలను వంచించారు

**రామగుండం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం**

**మెడికల్ కళాశాల తెచ్చిన ఘనత మాదే**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ గూటికి 200 మంది సామాజిక కార్యకర్తలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని, రామగుండం పారిశ్రామిక ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం 13వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కటుకు స్వాతి ప్రవీణ్ దంపతులతో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 13వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కటుకు స్వాతి ప్రవీణ్ పేరును ఆయన ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "అసెంబ్లీ ఎన్నికల వేళ



అభయహస్తం కార్డులతో ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు.. అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అట కెక్కించారు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను అభయహస్తం బాకీ ఏమైందని ప్రజలు నిలదీయాలి" అని కోరారు. కమిషన్ల కోసమే కూల్చివేతలు గత రెండేళ్లుగా రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, కేవలం కమిషన్లు, కూల్చివేతలే రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. అభివృద్ధి సాకుతో చిరు వ్యాపారుల పొట్టకొట్టి, వారి దుకాణాలను కూల్చివేసి రోడ్డున పడేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో పేదలకు అండగా ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా



పనిచేశామని గుర్తుచేశారు. రామగుండంకు మెడికల్ హబ్ గుర్తింపు "దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ కళాశాల కలను నెరవేర్చి, రూ.510 కోట్లతో భవన నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా మార్చడంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చాం. రామగుండం అభివృద్ధిని కాంక్షించే వారు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి" అనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిర్యాలరాజిరెడ్డి, మూల విజయరెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, రాకం లత దామోదర్, కుదుదుల శ్రీనివాస్, నూనే కొమర య్య, బొడ్డు రవీందర్, చిప్ప రాజేష్, శ్రీనివాస్, కలవేన మల్లేష్, శంకర్, దండే మహేందర్ పాల్గొన్నారు.

# 23లోగా ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాలి



**రామగిరి, ప్రభాతవార్త:**

ఈ నెల 23లోగా రామగిరి మండలంలోని సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించాలని రామగిరి ఎంపిడిఓ బద్రి శైలజారాణి సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రికార్డులను ఎంపిడిఓ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5వేల జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు రూ.2.5 లక్షల వరకు, వార్డు సభ్యులు రూ.50 వేల వరకు, అలాగే 5 వేల కంటే తక్కువ జనాభా కలిగిన సర్పంచ్ అభ్యర్థులు రూ.1.5 లక్షల వరకు, వార్డు సభ్యులు రూ.30 వేల వరకు ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ముగిసే వరకు ఖర్చుల వివరములు తెలియజేయాలని, ఒకవేళ ఎవరైనా ఖర్చుల వివరములు సమర్పించకపోతే వారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించబడతారని తెలిపారు. అందరూ విధిగా ఎన్నికల ఖర్చుల వివరములను సమర్పించాలని, ఎవరికైనా ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే రామగిరి సహాయ ఎన్నికల ఖర్చుల అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, ఎంపిఓ ఇట్టవేన మోనిక, పంచాయతీరాజ్ ఎఈ వరలక్ష్మీ, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్ కౌన్సెలింగ్

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కోసం సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 58 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 23 మంది ఉద్యోగులు ఈ కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ఇందులో 20 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇన్‌చార్జ్ జీఎం, ఎసఓటూజీఎం రాంమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఇన్‌చార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో రక్షణ ప్రథమం

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**



బొగ్గు ఉత్పత్తిలో రక్షణ ప్రథమమని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 కషి భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో జిఎం బి.వెంకటయ్య మాట్లాడారు. ముందుగా సింగరేణి సంస్థలో రక్షణతో పని చేస్తూ ఉత్పత్తిని సాధిస్తున్నా అధికారులకు, యూనియన్ నాయకులకు, కార్మికులకు అభినందనలు తెలియజేశారు. రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని తీయాలన్నారు. ఏ పని చేసిన దానికి సంబంధించిన రక్షణ పరికరాలు వాడినట్లైతే ప్రమాదాలు జరుగవన్నారు. గనిలోకి వెళ్ళేటప్పుడు టోపి, లైట్, బూట్లు, డ్రెస్సింగ్ కర్ర, ఫస్ట్ ఎయిడ్ కిట్, అలాగే బైక్ మీద వెలుతున్నప్పుడు హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ ధరించడం వల్ల భద్రతా చేకూరుతుందన్నారు. ఇంట్లో నుండి డ్యూటీకి వెళ్ళే ముందు తీరా టైం అయ్యాక వెళ్ళడం కన్నా ఓ పావుగంటా ముందే ఇంట్లో నుండి బయలుదేరడం వల్ల తొందరగా వెళ్ళాలి అనే హడావుడి ఉండదని, దాని వల్ల ప్రమాదాలు తగ్గుతాయన్నారు. భద్రతా పాటిస్తూ విధులు నిర్వహించడం వల్ల వ్యక్తి శ్రేయస్సుకు, కుటుంబ సంక్షేమానికి, సంస్థ ఎదుగుదలకు దోహదం చేస్తుందన్నారు, రక్షణ మదిలో, పనిలో, గనిలో అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 3 గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మోటపలుకుల మహేందర్, ఎసఓటు జిఎం మాలోతు రాముడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్, సంక్షేమ అధికారి అబ్దుల్ అజీజ్ తదితరులున్నారు.

# సింగరేణి మనుగడపై రాష్ట్ర ప్రభుత్వానిది ద్వంద్వ వైఖరి

## మణుగూరు బొగ్గు బ్లాకులను సంస్థకే అప్పగించాలి

## జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు కుట్ర

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రభుత్వ రంగ సంస్థగా ఎంతో చరిత్ర కలిగిన సింగరేణి మనుగడ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బి.ఎం.ఎస్) కేంద్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ధ్వజమెత్తారు. రామగుండం ఏరియా1లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూరులోని పీకే ఓసీ2, డిప్ ఎక్స్‌టెన్షన్ బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే అప్పగించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బాటలోనే ప్రస్తుత పాల గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణిని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తోందని సత్తయ్య విమర్శించారు. "గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాకును జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల సింగరేణికి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఇప్పుడు అదే పద్ధతిలో మణుగూరు బొగ్గు గనులను జెన్కో ద్వారా ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించాలని చూడటం కార్మికుల ఉపాధిని తాకట్టు పెట్టడమే" అని మండిపడ్డారు. హామీలు ఏమయ్యాయి? ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదమని హెచ్చరించిన విషయాన్ని సత్తయ్య గుర్తు చేశారు. గత ప్రభుత్వం సింగరేణిని వేలం నుంచి దూరం పెట్టిందని విమర్శించిన వారు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక సింగరేణిని కాదని జెన్కోకు అప్పగించేలా నిర్ణయాలు తీసుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. మణుగూరు బ్లాకులను సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రామగుండం ఏరియా1 సీఎస్పీ1 విభాగం నుంచి సూపర్ వైజర్లు నీరటి వేణు, మొలుగూరి భరత్ కుమార్ బి.ఎం.ఎస్ విధానాలకు ఆకర్షితులై యూనియన్‌లో చేరారు. వారికి కేంద్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి సాయవేణి సతీష్, ట్రెజరర్ గంగిశెట్టి నరసింహులు, మేడ అజయ్ కుమార్, మేడ రామ్మూర్తి, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య, పల్లె రవికుమార్, పుప్పాల నాగేంద్రప్రసాద్, నూతి శ్రీమన్నారాయణ, శ్రీరామోజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభి వృద్ధి పేర సింగరేణి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ లక్షలు ఖర్చు

రామగిరి, ప్రభాతవార్త:



రాణి రుద్రమదేవి స్టేడియం అభివృద్ధి పేరుతో సింగరేణి ఆర్జీ 3 ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ లక్షల రూపాయల ప్రజాధనంను ఖర్చు చేసి తర్వాత తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని బిజెపి సీనియర్ నాయకుడు మొలుమూరు శ్రీనివాస్ పటేల్ అన్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా క్రీడా మైదానంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాణి రుద్రమదేవి గ్రౌండ్?లో గడ్డి, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కానీ పనులు పూర్తయిన తర్వాత సరైన నిర్వహణ లేకపోవడం వల్ల, నాటిన గడ్డి మొత్తం ఎండిపోయి మైదానం నిరుపయోగంగా మారిందని, నీటి వసతి, పర్యవేక్షణ, సంరక్షణ ఏదీ లేకపోవడంతో లక్షల రూపాయల ఖర్చు చేసిన అభివృద్ధి పనులు దెబ్బతిన్నాయని, ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమే కాకుండా ప్రజాధనానికి జరిగిన ఘోరమైన దుర్వినియోగంగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పనులకు సంబంధించిన నిధులు ఎలా ఖర్చయ్యాయి, ఎవరి పర్యవేక్షణలో పనులు జరిగాయి, నిర్వహణ బాధ్యత ఎవరిదన్న అంశాలపై స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని, అందుకే సింగరేణి ఆర్జీ 3 ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అంఛనా వ్యయం, బిల్లులు, పనుల నాణ్యత, నిర్వహణ లోపాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తిగా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఇలాంటి పనులపై నిర్లక్ష్యానికి భవిష్యత్తులో తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాణి రుద్రమదేవి గ్రౌండ్‌ను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# వనదేవతల జాతరకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు

## సమ్మక్కసారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:





ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే వనదేవతల జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ధర్మారం మండలంలో పర్యటించి ఎంపిడిఓ కార్యాలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దొంగతుర్తి గ్రామానికి 11 వేల భక్తులు, బోట్ల వనపర్తి గ్రామానికి 9 వేల మంది భక్తులు, నంది మేడారం కు 6 వేల మంది భక్తులు, ధర్మారం కు 5 వేల మంది భక్తులు, కటికనపల్లి కు 10 వేల మంది భక్తులు, కొత్తూరుకు 6 వేల మంది భక్తులు, ఎర్ర గుట్టపల్లికు 8 వేల మంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతర కోసం వస్తారని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అంచనాలు తయారు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ నుంచి 272 కోట్ల రూపాయలు కేటాయించి మేడారంలో శాశ్వత నిర్మాణాలు చేశారని మంత్రి తెలిపారు. మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని కూడా ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. ధర్మారం మండలంలో సమ్మక్క సారలమ్మ జాతర జరిగే గ్రామాలకు 4 పంచాయతీ కార్యదర్శులను ఇంచార్జి గా నియమించడం జరిగిందని అన్నారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతరకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అన్నారు. జాతర సందర్భంగా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అక్కడ ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే సంబంధిత మండల పంచాయతీ అధికారి దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు. గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర వద్ద గద్దల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్.డి.ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. 2 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు మండలం లోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వచ్చే అవకాశం ఉంటుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, జాతర నిర్వహణ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అధికారులు అవసరం ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు మంత్రి ధర్మారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య, తహశీల్దార్ డి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేముల సుమలత, సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆటో ప్రయాణానికి ఆర్థిక సహాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని దివ్యాంగుల పునరావస కేంద్రంలోని వికలాంగులను వారి ఇంటి వద్ద నుండి దివ్యాంగుల సెంటర్కు తీసుకువచ్చి, సాయంత్రం ఐదు గంటలకు ఆటోలో దివ్యాంగుల ఇంటి వద్ద వదిలి వెళ్ళటానికి ఆటో ప్రయాణ చార్జికి పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్, సామాజికవేత్త అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు ముందుకు వచ్చి ఖర్చులు భరించారు. సందర్భంగా ఆటో ఖర్చులను వారికి అందించారు.

# అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్న మోడీ సర్కారు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కేంద్రంలోని మోడీ సర్కారు అన్ని వర్గాలకు అన్యాయం చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పత్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి రైస్ మిల్స్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ అనంతరం భారీ ధర్నా నిర్వహించారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2025 విద్యుత్తు సవరణ బిల్లు పేరుతో డిస్కములను ప్రైవేట్ వారికి అప్పగించి, రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్తును, గృహ జ్యోతి పథకం లబ్ధిదారులను, సబ్సిడీ పొందుతున్న ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి గ్రామీణ పేదల నోటికాడి బుక్కను లాక్కుందని తెలిపారు. కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను అమలు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. విత్తన చట్టం పేరుతో రైతుల ఉసురు పోసుకుంటుందని తెలిపారు. ఇన్సూరెన్స్ రంగంలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి సామాజిక భద్రత దెబ్బ తీసిందన్నారు. అణు విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు విదేశీ కంపెనీలకు అనుమతి ఇచ్చి దేశ ప్రజల రక్షణను గాలికి వదిలేసిందని తెలిపారు. ఈ విధానాలతో దేశ ఆర్థిక సార్వభౌమత్వం, అభివృద్ధి దెబ్బతింటాయని, అందుకని ఈ దేశ వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్థాయిలో కార్మికులను, రైతులను, వ్యవసాయ కూలీలను, ప్రజానీకాన్ని చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, రైతు సంఘం నాయకులు దుర్గయ్య, సిఐటియు నాయకులు ఎన్.బిక్షపతి, మెశిడే శ్రీనివాస్, డి.కొమరయ్య, జి.జ్యోతి, సిపెల్లి రవీందర్, ఎండి.కాజా, ఎస్.వెంకట స్వామి, ఎన్.నరసయ్య, ఎండి.యాకుబ్, గట్టయ్య, రాజమోళి, రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

రామగిరి, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ విధిగా వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మెయిన్ రోడ్డు ఇరువైపులా ఆమె మొక్కలు నాటారు. ప్రజలందరూ ఇంటింటా వీలైనన్ని మొక్కలు నాటి, వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేసి మొక్కలను సంరక్షించి భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, ఉపాధి హామీ ఫీల్డ్ ఇన్‌చార్జ్ కొమురయ్య, వార్డు సభ్యులు, ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలిఎఇని కోరిన సర్పంచ్



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని టిజిఎన్‌పిడిసిఎల్ ముత్తారం ఆపరేషన్స్ ఎఇ రాజేందర్‌ను సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ సోమవారం కలిసి కోరారు. గ్రామంలో కొత్త పోల్స్, లూజ్ పోల్స్, ఓవర్ లోడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త సింగల్ పేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఎఇ సానుకూలంగా స్పందించారని సర్పంచ్ పేర్కొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

ప్రసవం నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో ఓ గర్భిణి అంబులెన్స్‌లోనే సాధారణ ప్రసవం జరిగి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. మండలంలోని సరస్వతినగర్‌కు చెందిన బానోతు చందన నిండు గర్భిణిగా ఉండగా ఆదివారం రాత్రి పురుటి నొప్పులు రావడంతో గూడూరుకు చెందిన 108 అంబులెన్స్‌లో ప్రసవం కొరకు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసారు. ఆసుపత్రికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని బ్రాహ్మణపల్లి వద్ద పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది సుప్రియ, రాజ్‌కుమార్‌లు ప్రథమ చికిత్స అందించి సాధారణ ప్రసవం చేసారు. మొదటి కాన్పులోనే సాధారణ ప్రసవం జరిగి మగబిడ్డ జన్మించగా తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

మండలంలోని హనుమాన్‌తండా సమీపంలో ఈనెల 18న జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అదే గ్రామానికి చెందిన భూక్య దూద్య (75) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. గూడూరులో యూరియా ఖరీదు చేసుకున్న దూద్యా హనుమాన్‌తండాకు చెందిన షేక్ నాగులు ఆటోలో ఆ బస్తాలు వేసుకొని ప్రయాణిస్తున్న క్రమంలో ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిందని, ఈ ప్రమాదంలో దూద్యతో పాటు ఈసం పల్లవి, యశ్వర్ధన్‌లకు గాయాలయ్యాయని, వీరిని చికిత్సకై అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ దూద్య మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### ఆదర్శ పాఠశాలను సందర్శించిన నూతన పాలకవర్గం

రఘునాథపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని [illegible] గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలను వెల్ది గ్రామ నూతన పాలకవర్గం సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి వార్డుసభ్యులతో కలిసి ఆదర్శపాఠశాల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాలించి విద్యార్థులకు మంచిబోధన భోజనం అందించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని ఉపాధ్యక్షులు సూచించారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండేటట్లు విద్యార్థులను క్రమశిక్షణ కలిగిన విద్యార్థుల తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మండలనోడల్ ఆఫీసర్ బాగుందండి నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజ్, వార్డు సభ్యులు రాపాక శ్రీనివాస్, కావటి చందు, జీడికంటి నాగరాజు, సింగపురం అఖిల్, పంచాయతి కార్యదర్శి కవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరీని కలిసిన ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సినీ కళామతల్లి ముద్దు బిడ్డ, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమంలో అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న పాల్గొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ, నెక్లెస్ రోడ్డు ఎన్టీఆర్ ఘాట్, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదానం, వైద్య శిబిరాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ చైర్మన్ నారా భువనేశ్వరిని ఈ సందర్భంగా ఆయన కలిశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, ప్రతీ సంవత్సరం జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా నిర్వహిస్తునటువంటి పలు సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలిపారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఎన్టీఆర్ అభిమానులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## మంథని 13వ వార్డు నుండి బరిలో రాహుల్

మంథని ప్రభాతవార్త;



మంథని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని జనరల్ స్థానంగా కేటాయించిన 13వ వార్డు నుండి కాంగ్రెస్ నాయకుడు పాకశాస్త్ర ప్రావీణ్యుడు మంథని రాహుల్ పోటీకి సిద్ధమయ్యాడు. ఈ వార్డు పరిధిలో తమ



సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉండటంతో అందరి మద్దతు తనకే ఉంటుందని భావించి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 13వ వార్డు నుండి పోటీలో ఉండేందుకు తగిన విధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. యువకుడు అయిన రాహుల్ ప్రతి వ్యక్తితో సత్ సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా శుభకార్యాల్లో వంటలు చేస్తూ అందరికీ సహాయకారిగా ఉంటూ మన్ననలను అందుకుంటున్నారు. యువత మద్దతు ఉన్న రాహుల్ ఈ వార్డు నుండి ఎన్నికల బరిలో ఉండటానికి సిద్ధపడ గా అతనికి వార్డు పరిధిలోని ఓటర్ల నుండి అనూహ్యంగా మద్దతు లభిస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కోసం ప్రయత్నం చేస్తూనే అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు ఆయన ప్రకటించారు.



## దరియాపూర్ చెక్ డ్యాం నిర్మాణానికి భూమి పూజ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన చెక్ డ్యాం నిర్మాణానికి సోమవారం సర్పంచ్ రాపల్లి రాజయ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎపిఓ దయామణి, ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త:

## శిక్షణకు బయలుదేరిన ఓదెల సర్పంచులు.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని అన్ని గ్రామాల లో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కు జనవరి 19 నుండి జనవరి 23 వరకు మొదటి విడతగా ఓదెల, పోత్కపల్లి,గుంపుల, గూడెం, ఇందుర్తి, బాయమ్మపల్లి, రూపు నారాయణపేట, శానగోండ, జీలకుంట, భీమరపల్లి, కొమురె, న్నాసానిపల్లి, అబ్బిడిపల్లి ,లంబాడి తండా, కొలనూర్, ఉప్పరపల్లి గోపరపల్లి ,హరిపురం ,పిట్టల ఎల్లయ్య పల్లి ,గుండ్లపల్లి, కనగర్తి, మడక గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పెద్దపల్లి మండలంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచులకు నాలుగు రోజుల శిక్షణ ఇవ్వనున్నారు ఈ సందర్భంగా మండలంలో నూతనంగా ఎన్నికైన అన్ని గ్రామాల సర్పంచులు శిక్షణ తీసుకోవడానికి పెద్దపల్లి కి బయలుదేరారు

## అభివృద్ధి దిశలో పెద్దపల్లి పరుగులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అభివృద్ధి దిశలో పెద్దపల్లి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. పెద్దపల్లిలోని 18, 19, 20, 22, 24, 25, 30, 34, 35 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారులకు 105 ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ, శంకుస్థాపనలు చేసి, వారికి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని, అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చాలా మేరకు సొంతిల్లు లేని పేద ప్రజలు ఉన్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని, గత బిఆరఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆరఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇళ్లు కూడా అందించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని. రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గొప్ప సంఖ్యలో విజయం సాధించి తీరుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మాజీ ఏఎంసి చైర్మన్ పుల్లూరి వర్ధంతి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో సోమవారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుల్లూరి రఘువర్ధన్ రావు 12వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాడె సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ అప్పట్లో నాలుగు మండలాల పరిధిలో ఉన్న ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీకి రఘువర్ధన్ రావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘువర్ధన్ రావు సతీమణి పుల్లూరి మంజుల రావు, కుమార్తె నిహారిక రావు, నాయకులు తాళ్ళపెల్లి లింగయ్య గౌడ్, దేవి మల్లేశం, బొంగాని సత్యనారాయణ, రాసమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అమలు చేయాలి:జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహార చెల్లింపులు జిల్లా స్థాయిలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వానికి పరిహార ప్రతిపాదనలు కూడా ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్ షిప్ లకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం పెండింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల స్థితిగతుల గురించి కలెక్టర్ రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తు వెబ్ సైట్ నందు నమోదు చేయాలని, ఏప్రిల్ 9 నుంచి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కోసం హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆయా ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు ఓసి విద్యార్థులు 200 రూపాయలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ దివ్యాంగులు ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాలని , ఇతర వివరములకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహిళా భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ప్రతి గ్రామంలో మహిళా భవనాలను నిర్మించారని,ఆ క్రమంలోనే పెద్దాపూర్ గ్రామంలో కూడా దాదాపు 1000 మంది మహిళా సంఘాల సభ్యుల కోసం భవన నిర్మాణాన్ని ప్రారంభించారని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీనరసయ్య తెలిపారు.ఈ మేరకు సోమవారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల అవసరాలను గుర్తించి ఈ భవనం కోసం టెండర్ ద్వారా సుమారు 10 లక్షల రూపాయల నిధులను విడుదల చేసి పనులను ప్రారంభించిందని గుర్తు చేశారు.అయితే ప్రభుత్వం మారిన తర్వాత ఈ భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్దాపూర్ గ్రామంలో సుమారు 1000 మంది మహిళలు వివిధ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు.భవనం పూర్తి కాకపోవడంతో వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే,అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మహిళా భవన్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే వెచ్చించిన ప్రజా ధనం వృథా కాకుండా చూడాలని,మహిళల ప్రయోజనాల దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.తమ డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే మహిళల పక్షాన పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు

## హరిపురం రుత్విక కు ఇంటర్నేషనల్ కరటే పోటీలో అవకాశం

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్రామ ముద్దుబిడ్డ ముప్పు రుత్విక కు కరాటే లో గ్రీన్ బెల్ట్ రుత్విక అండర్ 14 కేటగిరీ అద్భుత ప్రతిభను కనబరిచి పలు రాష్ట్రాలు, వివిధ ప్రాంతాల్లో జరిగిన కరాటే పోటీలలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి నిరంతరంగా విజయాలు నమోదు చేసింది. 2024-25 సంవత్సరంలో గోవా, విశాఖపట్నం, కరీంనగర్, గోదావరిఖని మొదలైన ప్రాంతాలలో నిర్వహించిన కరాటే పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించింది ఈ ప్రతిభను గుర్తించిన నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ కమిటీ రుత్విక ను ఎంపిక చేసి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు ఆమెకు అవకాశం లభించిందని తెలిపారు రుత్విక విజయంపై గ్రామం, మండలం, జిల్లా వాసులు రుత్విక కు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు ఆమెను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.

## వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వంశీ సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి, అప్పన్నపేట, గొల్లపల్లి ఎక్స్ రోడ్, పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌ను వారు హెచ్‌కెఆర్ హైవే అథారిటీ సిబ్బందితో కలిసి సందర్శించి, గతంలో జరిగిన ప్రమాదాల గల కారణాలపై విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను అధ్యయనం చేసి, భవిష్యత్తులో ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. రోడ్డు మార్కింగ్‌లు, సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ వంటి భద్రతా చర్యలను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు.

## ఫైనల్స్‌లో విన్నర్‌గా టెంపుల్ యూత్

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో సోమవారం నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నక్క అమ్ములు స్మారకార్థం వన్ డే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో టెంపుల్ యూత్ టీం విజయం సాధించగా స్థానిక సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. లీగ్ మ్యాచ్లు ఆడి హనుమాన్ నగర్ టెంపుల్ యూత్, నేతాజీ యూత్ జట్లు గెలిచి ఫైనల్‌కు చేరుకున్నాయి.ఉత్కంఠంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటగా బ్యాటింగ్ చేసిన టెంపుల్ యూత్ 10 ఓవర్ల లో మూడు వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. గెలుపే లక్ష్యంగా బరిలో దిగిన నేతాజీ యూత్ 10 ఓవర్ల లో 9 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేయగా ఏడు రన్స్ తేడాతో టెంపుల్ యూత్ విజయం సాధించింది. ప్రతిభ కనబర్చిన నేరెళ్ల శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

## సమ్మక్క జాతర ఏర్పాట్లను సమీక్షించిన ఎస్సై



ఓదెల,ప్రభాతవార్త:

జనవరి 28,29,30 తేదీలలో జరిగే ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో పురాతన సమ్మక్క గుట్టలలో వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జాతరలో జరిగే ఏర్పాట్లను పోత్కపల్లి రమేష్ , ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య సోమవారం సందర్శించారు జాతర నిర్వాహకులతో స్థానిక నాయకులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని జాతరకు ఎక్కువ మొత్తంలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై రమేష్ చర్చించారు. జాతర ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జాతర నిర్వాహకులకు ఎస్ఐ సూచించారు ఈ కార్యక్రమంలో సామ డిల్లి శంకర్ సమ్మక్క సారలమ్మ చైర్మన్ కొలిపాక మధులయ్య కమిటీ సభ్యులు ఉన్నారు

## గుంపుల మూల మలుపు వద్ద చెట్ల తొలగింపు,



. ఓదెల,ప్రభుతవార్త:

ఓదెల మండలం పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం గుంపుల గ్రామములో ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంపుల గ్రామంలో విస్తృత రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులలో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఎస్సై చేపట్టారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ గుంపుల గ్రామములో ఎస్సీ కాలనీ వద్ద మూల మలుపు ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, మూలమలుపు వద్ద ఇరువైపులా నుంచి వచ్చే వాహనాలు కనబడే విధంగా ఇరువైపులా చెట్ల కొమ్మలను కొట్టి వేయడం జరిగిందని అదే విధంగా స్పీడ్ బ్రేకర్ గూడెం కెనాల్ వద్ద మూల మలుపు ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, మూలమలుపు వద్ద ఇరువైపులా నుంచి వచ్చే వాహనాలు కనబడే విధంగా ఇరువైపులా చెట్ల కొమ్మలను జెసిపి సహాయంతో తొలగించి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రతి ఒక్కరూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడం సాధ్యమవుతుందని అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆటో డ్రైవర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజపూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కాల్వ శ్రీనివాస్

రామగిరి, ప్రభాతవార్త:



రాజాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాల్వ శ్రీనివాస్ యాదవ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలాధ్యక్షుడు రొడ్డ బాపన్న శ్రీనివాస్‌కు కాంగ్రెస్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామని,అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చూస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ట తిరుపతి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ,లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.